PRAJAPAKSHAM

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఎడిటర్ : కె.శ్రీనివాస్‌రెడ్డి

2024, మార్చి 17 ఆదివారం

హైదరాబాద్ | సంపుటి 26, సంచిక: 269, పేజీలు: 8
ఖమ్మం : 8+8, కరీంనగర్ : 8+8
మహబూబ్‌నగర్: 8, వెల రూ. 5.00

Published from: Hyderabad
Khammam, Karimnagar, Mahabubnagar

శిథిలం
రూ॥90/-
పేజీలు:96
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్).హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

# సార్వత్రిక రణభేరి

## ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు

మే 13న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే విడతలో పోలింగ్

ఏప్రిల్ 19న తొలి దశ....

జూన్ 1న తుది విడత ఎన్నికలు

పార్లమెంట్, నాలుగు అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కోడ్






**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల రణభేరి మోగింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం నాడు ప్రకటించింది. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త నియమితులైన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధుతో కలిసి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు 543 లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఏడు దశల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 19న తొలి దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండో దశ ఏప్రిల్ 26న, మూడో దశ మే 7న, నాలుగో దశ మే 13నన, ఐదో దశ మే 20న, ఆరో దశ మే 25న, ఏడో దశ జూన్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు రాజీవ్ తెలిపారు. జూన్ 16 లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉపఎన్నికలు ఉంటాయన్నారు. బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లో ఏడు దశల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. జూన్ 1న ఆఖరి విడత ఎన్నికలు ముగిశాక మూడు రోజుల వ్యవధిలోనే జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అయితే తొలి విడత ఎన్నికలు జరిగే రాష్ట్రాలు కనీసం ఆరువారాలపాటు ఫలితాల కోసం వేచిచూడాల్సివుంటుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు నాల్గొవ దశలోనే ఒకేసారి పూర్తవుతాయి. కాగా, ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో తక్షణమే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 175, ఒడిశాలో 147, అరుణాచల్ ప్రదేశ్‌లో 60, సిక్కింలో 32 శాసనసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఒకే విడతలో ఏప్రిల్ 19వ తేదీన ఎన్నికల జరగనుండగా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకు ఒకే విడతలో ఏప్రిల్ 13న ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా ఒడిశా అసెంబ్లీకి నాలుగు దశల్లో మే 13న, మే 20న, జూన్ 1వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే జమ్ముకశ్మీర్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారని అంతా భావించినప్పటికీ శనివారం షెడ్యూల్ ప్రకటించలేదు. ఇక ఏప్రిల్ 19న మొదటి విడతలో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో ఎన్నికల జరగనున్నాయి. రెండవ విడతలో ఏప్రిల్ 26న 13 రాష్ట్రాలు, తరువాయి 2లో



## సాధారణ ఎన్నికలు - 2024

| విడతలు | పోలింగ్ తేదీ | పోలింగ్ స్థానాలు |
|---|---|---|
| 1 | 19-04-2024 | 102 |
| 2. | 26-04-2024 | 89 |
| 3. | 07-05-2024 | 94 |
| 4. | 13-05-2024 | 96 |
| 5. | 20-05-2024 | 49 |
| 6. | 25-05-2024 | 57 |
| 7. | 01-06-2024 | 57 |

మొత్తం నియోజకవర్గాలు 543

## జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు

**మొదటి దశ (102) :** అరుణాచల్ ప్రదేశ్ (2), అసోం (5), బిహార్ (4), ఛత్తీస్‌గఢ్ (1), మధ్యప్రదేశ్ (6), మహారాష్ట్ర (5), మణిపుర్ (2), మేఘాలయ (2), మిజోరం (1), నాగాలాండ్ (1), రాజస్థాన్ (12), సిక్కిం (1), తమిళనాడు (39), త్రిపుర (1), ఉత్తరప్రదేశ్ (8), ఉత్తరాఖండ్ (5), పశ్చిమబెంగాల్ (3), అండమాన్ నికోబార్ (1), జమ్ముకశ్మీర్ (1), లక్షద్వీప్ (1), పుదుచ్చేరి (1)

**రెండో దశ(89):** అసోం (5), బీహార్ (5), ఛత్తీస్‌గఢ్ (3), కర్ణాటక (14), కేరళ (20), మధ్యప్రదేశ్ (7), మహారాష్ట్ర (8), మణిపుర్ (1), రాజస్థాన్ (13), త్రిపుర (1), ఉత్తర్ ప్రదేశ్ (8), పశ్చిమ బెంగాల్ (3), జమ్ముకశ్మీర్ (1)

**మూడో దశ (94):** అసోం (4), బీహార్ (5), ఛత్తీస్‌గఢ్ (7), గోవా (2), గుజరాత్ (26), కర్ణాటక (14), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), యుపి (10), పశ్చిమ బెంగాల్ (4), దాద్రానగర్ హవేలీ, దమన్ దీప్ (2), జమ్ముకశ్మీర్ (1)

**నాలుగో దశ (96):** ఆంధ్రప్రదేశ్ (25), బీహార్ (5), జార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), తెలంగాణ (17), యుపి (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్ముకశ్మీర్ (1)

**ఐదో దశ (49):** బీహార్ (5), జార్ఖండ్ (3), మహారాష్ట్ర (13), ఒడిశా (5), యుపి (14), పశ్చిమ బెంగాల్ (7), జమ్ముకశ్మీర్ (1), లడఖ్ (1)

**ఆరో దశ (57):** బీహార్ (8), హర్యానా (10), జార్ఖండ్ (4), ఒడిశా (6), యుపి (14), పశ్చిమ బెంగాల్ (8), ఢిల్లీ (7)

**ఏడో దశ (59):** బీహార్ (8), హిమాచల్ ప్రదేశ్ (4), జార్ఖండ్ (3), ఒడిశా (6), పంజాబ్ (13), యుపి (13), పశ్చిమ బెంగాల్ (9), చండీగఢ్ (1)



# కవితకు కస్టడీ

ఈనెల 23వ తేదీ వరకు ఇడి కస్టడీకి అనుమతి

రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు

**న్యూఢిల్లీ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కుమార్తె, ఎంఎల్‌సి కె.కవిత (46) ను మద్యం అవినీతి కేసులో విచారణ నిమిత్తం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారం రోజులు తరువాయి 2లో

# గత పదేళ్లలో రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ మహాలూటీ చేసింది

కుటుంబ పార్టీలు అవినీతిలో భాగస్వామ్యం: ప్రధాని నరేంద్రమోడీ

ప్రజాపక్షం/ నాగర్‌కర్నూల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ మహాలూటీకి పాల్పడిందని, కుటుంబపార్టీలు అవినీతిలో భాగస్వాములుగా ఉంటాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమర్శించారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్‌కంటే ముందే దేశప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని 400 సీట్లకుపైగా ఎన్‌డిఎ కూటమి విజయం సాధిస్తుందని, దేశంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజల మద్దతు అద్భుతంగా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. పేదల జీవనప్రమాణం బిజెపి ప్రభుత్వ ఏర్పాటుతోనే సాధ్యమవుతుందన్నారు. పదేళ్లలో నిరుపేదలకు బ్యాంక్ ఖాతాలతోపాటు



నీళ్లు, విద్యుత్, నూతన గృహాలు, ఉచిత వ్యాక్సినేషన్ వంటి అనేక నూతన ఒరవడితో దేశప్రజలకు సేవ చేశారన్నారు. మోడీ మాట ఇచ్చారంటే తప్పేదిలేదని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. టిఆర్‌ఎస్.. కాంగ్రెస్ అడుగుజాడల్లో నడిచేపార్టీ అని విమర్శించారు. కెసిఆర్ తరువాయి 2లో



## పడగొట్టాలని చూస్తే.. మీ పక్కన ఎవ్వరూ ఉండరు

తన పని తనను చేయనిస్తే, ప్రతిపక్షాలు వారి పని వారు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తమ కాళ్లల్లో కట్టె పెట్టి ప్రభుత్వాన్ని పడగొట్టాలని అనుకుంటే, ఆ ఆలోచనచేస్తే, "మీరు నిద్ర లేచే లోపల మీ పక్కన ఎవ్వరూ తరువాయి 2లో

# కవిత అరెస్టు.. ఎన్నికల స్టంట్

కెసిఆర్ ఖండించలేదు... మోడీ స్పందించలేదు...

వందరోజుల పాలనలో ప్రతి నిమిషమూ ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేశాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దొంగ దెబ్బతీసేందుకు బిజెపి, కాంగ్రెస్ నాటకమాడుతున్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. కవిత అరెస్ట్‌ను కెసిఆర్ ఖండించలేదని, రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ స్పందించలేదని, వీరిద్దరి మౌనం వెనకాల వ్యూహం ఏమిటని నిలదీశారు. కవిత అరెస్టు ఒక ఎన్నికల స్టంట్‌గా అభివర్ణించారు. తమ వంద రోజుల పరిపాలన తనకు పూర్తిగా సంతృప్తినిచ్చిందని, ఈ వందరోజుల్లో ప్రతి నిమిషమూ ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేశామని, ప్రజలకు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో పరిపాలన అందించామని వివరించారు. తమ పరిపాలనకు లోక్‌సభ ఎన్నికలు ఒక రిఫరెండం అని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని సిఎం నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మోడీ మాడల్ అంటే ఏమిటో ప్రజలకు వివరించాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేసి, తల్లిని చంపి, పిల్లను బతికించారని వ్యాఖ్యానించిన మోడీకి తెలంగాణ పదాన్ని పలికే అర్హత లేదన్నారు. డ్రామాలను కట్టిపెట్టి, తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారు?, విభజన హామీలను ఎందుకు నెరవేర్చలేదో?, మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతినివ్వలేదో సమాధానం చెప్పాలని ప్రధాని మోడీని డిమాండ్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే కవిత అరెస్ట్ డ్రామాకు బిజెపి తెర తీసిందని విమర్శించారు. నల్ల ధనాన్ని తీసుకొచ్చి ప్రజల బ్యాంక్ ఖాతాలలో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎంత మంది ఖాతాలో డబ్బుల వేశారని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని సిఎం ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రానికి ఉక్కు కర్మాగారం, కాజీపేట ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. లోక్‌సభ తరువాయి 2లో



# భారీగా నగదు పట్టివేత

ప్రతిమ మల్టీప్లెక్స్‌లో పట్టుబడ్డ రూ.6.67 కోట్లు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నడిబొడ్డున ఉన్న ప్రతిమ మల్టీప్లెక్స్‌లో శనివారం తెల్లవారుజామున రూ.6.67 కోట్ల నగదును సీజ్ చేయడం కలకలం రేపింది. పెద్ద మొత్తంలో లెక్క చూపని నగదు ఉన్నదనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తరువాయి 2లో

# తెలంగాణ నుంచి పోటీ తప్పదు

మరోమారు పాపాలు చేసేందుకు సిద్ధమైన బిజెపి

కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ దేశానికి నష్టం

100 రోజుల కాంగ్రెస్ పాలన సంతృప్తికరం : కూనంనేని



ప్రజాపక్షం/ ఖమ్మం

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సిపిఐ పోటీలో ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఐదు నియోజకవర్గాల్లో ఏదో ఒక దాని నుంచి పోటీకి అవకాశం కల్పించాలని మిత్రపక్షమైన కాంగ్రెస్ దృష్టికి తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మిత్రపక్షాలను కలుపుకుని పోయి బిజెపిని ఓడించాల్సిన ప్రధాన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. లౌకికవాద పార్టీయైన కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ పోతే దేశానికి ప్రమాదమని, మరోసారి మతోన్మాద శక్తులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉందని కూనంనేని తెలిపారు. పెద్దపల్లి, వరంగల్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం నియోజక వర్గాల్లో ఒక స్థానం నుంచి సిపిఐకి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే కాంగ్రెస్ దృష్టికి తీసుకుపోయామని ఈనెల 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర సమావేశాల్లో పోటీపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశంలో ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయని బిజెపి మరోమారు పాపాలు చేసేందుకు సిద్ధమైందని కూనంనేని తెలిపారు. ఎన్నికల ముందు రామ మందిరం, తరువాయి 2లో

# ఎపి భవన్ విభజన

కేంద్ర ప్రభుత్వం ఆమోదం.. : హోంశాఖ ఉత్తర్వులు

తెలంగాణకు 8.254 ఎకరాలు, ఎపికి 11.536 ఎకరాలు

ప్రజాపక్షం/హైదరాబాద్



ఢిల్లీలోని ఎపి భవన్ విభజనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లకు ఎపి భవన్ విభజనకు మోక్షం లభించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి భవన్ విభజనపై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ అంగీకారం తెలిపింది. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందానికి కేంద్ర హోం శాఖ ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. దీని ప్రకారం తెలంగాణకు 8.254 ఎకరాలు రానున్నాయి. అందులో శబరి బ్లాక్‌లో మూడు ఎకరాలు, పటౌడి హౌస్‌లో 5.245 ఎకరాలు రానున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు 11.536 ఎకరాలు వెళ్లనున్నాయి. 5.781 ఎకరాల్లో ఉన్న స్వర్ణముఖి బ్లాక్, గోదావరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్‌లో 3.259 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 2.396 ఎకరాలు ఎపికి వెళ్లనున్నాయి. ఈ ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు ఆమోదం తెలిపాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు మల్లు రవి చెప్పారు.

## అరెస్టు.. ఎన్నికల స్టంట్

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో 12 స్థానాలు వస్తాయని సర్వేలన్నీ చెబుతున్నాయని, అందుకే బిజెపి, బిఆర్ఎస్ కలిసి చిల్లర రాజకీయాలకు తెరతీశారని మండిపడ్డారు. ఈసారి రాష్ట్రానికి ఇడి,మోడీ రాష్ట్రానికి కలిసే వచ్చారన్నారు. కాంగ్రెస్‌ను దొంగ దెబ్బ తీయడానికి బిఆర్ఎస్, బిజెపి కలిసి ఆడుతున్న నాటకాన్ని తెలంగాణ సమాజం గమనించాలని ఆయన కోరారు. సానుభూతితో బిఆర్ఎస్,అరెస్టు చర్యలతో బిజెపి ఓట్లు కొల్లగొట్టాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ విమర్శించారు. లిక్కర్ స్కామ్ వ్యవహారం ఒక టీవీ సీరియల్ ఎపిసోడ్స్ లా సాగుతోందన్నారు. కవితను అరెస్టు చేసే సమయంలో కెసిఆర్ అక్కడకు రాకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు.

**ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు మోడీకి తగవు**

తమ ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేయడం పదేళ్ల పాటు ప్రధానిగా చేసిన మోడీ స్థాయికి తగదని సిఎం రేవంత్ హితువు పలికారు. పదేళ్ల కెసిఆర్ అవినీతిపై ఎందుకు విచారణ చేపట్టలేదో బిజెపి నేతలు సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. తాము కాళేశ్వరంపై న్యాయ విచారణ చేయిస్తున్నామని, ఆ విచారణ నివేదికల ఆధారంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని, అలాగని అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరినీ వదలబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలుస్తున్నామని, కేంద్రంతో పాటు పక్క రాష్ట్రాలతో తాము గిల్లికజ్జాలు పెట్టుకోవడంలేదని, రాష్ట్రానికి రావాల్సిన నిధులపై సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగిస్తున్నామన్నారు.

**మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు**

మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేసి, తమ ప్రభుత్వం చరిత్రను సృష్టించిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఒక విశ్వాసాన్ని కల్పించే ప్రయత్నం చేశామన్నారు. ప్రతీ నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకున్నామని, ప్రజాభవన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, సమస్యలను పరిష్కరిస్తున్నామని, గతంలో నిషేధిత ప్రదేశంగా ఉన్న సచివాలయాన్ని తాము అధికారంలోనికి వచ్చిన తర్వాత అందరికీ ప్రవేశం కల్పించే స్వేచ్ఛను కల్పించామన్నారు. తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజా సంఘాలతో ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు స్వీకరించామని, ఈ ప్రభుత్వంలో అందరినీ భాగస్వాములను చేస్తున్నామని వివరించారు. మార్పు మొదలైందని, మార్పు జరుగుతోంది అని ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నామన్నారు. విభజన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటున్నామన్నారు. గత పాలనలోని చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతూ ముందుకు వెళ్తున్నామని, ముందు, ముందు ఇంకా బాధ్యతతో అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆరు గ్యారంటీలను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు. .

## ఎవ్వరూ ఉండరు

(మొదటి పేజీ తరువాయి)

ఉండరు.. తొడుక్కునే బట్టలు కూడా ఉండవు'' అని హెచ్చరించారు. పడగొడుతామంటే తేదీ చెప్పాలని, దాని పరిణామాలు ఏమిటో తాను చెబుతానని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వానికి పడగొట్టాలని చూస్తే, అందుకు తగిన ప్రణాళిక తమ వద్ద సిద్ధంగా ఉన్నదన్నారు. తాను దేనికైనా సిద్ధమేనన్నారు. బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత 'మన ప్రభుత్వం వస్తుంది' ఎవరు చింతించొద్దు..కొందరికి మంత్రి పదవులు కూడా హామీనిచ్చారు'' అని తనను కలిసిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలు సమాచారమిచ్చారని రేవంత్ తెలిపారు. ఇటువంటి పరిస్థితి వస్తే స్వేచ్ఛ ఉన్న ప్రభుత్వాన్ని వదులుకోబోమని, ఆ నిర్బంధాల ప్రభుత్వాన్ని (బిఆర్ఎస్) మళ్లీ తెచ్చుకుంటామా?, తమ (కాంగ్రెస్) ప్రభుత్వానికి అండగ నిలబడుతామని, వారు చెబుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనిచూస్తే ఆ పార్టీలో ముగ్గురో, నలుగురు తప్పా ఐదో మనిషి మిగలబోరని హెచ్చరించారు. ఇప్పటికైనా అతితెలివి తేటలు మానేయాలని, ప్రజా తీర్పును గౌరవించాలని బిఆర్ఎస్‌కు హితువు పలికారు . తాము ప్రజా పాలన పైనే దృష్టి పెట్టామని, పార్టీ ఫిరాయింపులకు పాల్పడబోమని స్పష్టం చేశారు. ఒక వేళ ప్రభుత్వాన్ని పడగొట్టే పోటీ పెడితే మాత్రం తాము నిలబెట్టే ప్రయత్నం చేస్తామని సిఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణ నుంచి పోటీ తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

తలంబ్రాలు అంటూ ప్రజలను వంచించే ప్రయత్నం చేసిందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల మధ్య మతం పేరిట విభజన తీసుకు వచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉద్యోగాల కల్పన జరగకపోయినా, పేదరికం పెరిగిపోయిన పట్టించుకోని బిజెపి రాముని పేరుతో ఓట్లు పొందాలని చూస్తుందన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో బిజెపి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందని కూనంనేని ఆరోపించారు. క్విట్‌ప్రోకో పద్ధతిలో బిజెపికి పారిశ్రామిక వేత్తల నుండి కార్పోరేట్ సంస్థల నుండి కోట్ల రూపాయల నిధులు సమకూరాయన్నారు. అదిరించో, బెదిరించో ప్రాంతీయ పార్టీలను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో సిబిఐ, ఇడి వంటి సంస్థలను బిజెపి ప్రయోగిస్తుందన్నారు. కవిత అరెస్టు గురించి కూనంనేని మాట్లాడుతూ అరెస్టు చేసిన పద్ధతిని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాదని చెప్పేందుకే కవితను అరెస్టు చేశారని తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంగా దొరకని ఆధారాలు ఇప్పుడే దొరికాయా అని ఆయన ప్రశ్నించారు. సిసోడియా సంవత్సరం నుంచి జైలులో ఉంటున్న సంగతి సిబిఐ, ఇడికి తెలియదా అన్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో పొత్తు ధర్మాన్ని పాటిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోను మతోన్మాద బిజెపికి అవకాశం ఇవ్వరాదని తెలంగాణ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పక్షాన పిలుపునిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ లేని శూన్యతలో బిజెపికి అవకాశం ఇవ్వవద్దన్నారు. తమిళనాడులో కమ్యూనిస్టులతో డిఎంకె కలుపుకుపోతుందని కొంత మేర త్యాగాలకు సిద్ధమైందని తెలంగాణ కాంగ్రెస్ కూడా అవిధమైన ఆలోచన చేసి పొత్తుకు సానుకూల వాతావరణాన్ని తీసుకు రావాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. 100 రోజుల పాలనపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 100 రోజుల పాలన సంతృప్తికరంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారన్నారు. ఆర్థిక కుంభకోణాలను వెలుగులోకి తీసుకు రావడం, విద్యుత్, ఇరిగేషన్ లోసుగులు బయటకు రావడం అన్నింటికి మించి హామీల అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఉభయ జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్‌కె సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## మహాలూటీ చేసింది

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని మార్చాలని అంటున్నారని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చినమాటను తప్పిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆరోపించారు. అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరూ తప్పించుకోలేదని, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలన్నారు. తెలంగాణలో అధిక స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోపిడీ చేసిందని రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంపి రాములు, నాగర్ కర్నూల్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థులు భరత్‌ప్రసాద్, డికె అరుణ, తల్లోజు ఆచారి, సుధాకర్‌రావు, దిలీప్‌చారి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏపికి ప్రశ్నించే వారే కావాలి...

### బాబు, జగన్, పవన్‌ను ఓడించండి
### ఉక్కు పరిరక్షణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**విశాఖపట్నం / గాజువాక :** ఢిల్లీ నుంచి సుల్తాన్లు వచ్చినా'విశాఖ ఉక్కు'ను ఒక్క ఇంచ్ కూడా కదిలించలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' పేరుతో శనివారం సాయంత్రం స్టీల్ ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ సిపిఐ సిపిఎం నేతలు పాల్గొన్న ఈ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం షర్మిల నడుం బిగించారని, ఉక్కు సంకల్పంతో సభ పెట్టారన్నారు. వైఎస్ఆర్ సంకల్పాన్ని నిలబెట్టే వారే ఆయన వారసులవుతారని, ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టేవారు వారసులు కారన్నారు. ప్రశ్నించే నాయకుడు లేకే ప్రధాని మోదీ ఏపీని పట్టించుకోవడం లేదని, ఢిల్లీని డిమాండ్ చేసి, కావాల్సింది సాధించుకునే నాయకత్వం ఇప్పుడు లేదన్నారు. అందుకే పదేళ్లయినా ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేదని, పోలవరం పూర్తి కాలేదన్నారు. భాజపా అంటే.. బాబు, జగన్, పవన్. ఇదే మోదీ బలగం అని రేవంత్ రెడ్డి ఘాటుగా అన్నారు. ఎవరు గెలిచినా ఆయనకు మద్దతిచ్చే వారేనని, ఈ ప్రాంత సమస్యలపై నిటారుగా కొట్లాడే నాయకులు కావాలన్నారు. ఏపీ ప్రజలకు కావాల్సింది పాలకులు కాదని, ప్రశ్నించే గొంతుకలు కావాలన్నారు. తెలుగు వారి హక్కులు కాపాడుకొనేందుకు అంతా ఏకమవుదాం అని, ఏపీ ప్రజలు కష్టాల్లో ఉన్నారని షర్మిల ఇక్కడకు వచ్చారన్నారు. ఎవరో వచ్చి విశాఖ ఉక్కును అమ్ముతామంటే ఊరుకోబోమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీలో పోరాటం ఎంత కష్టమో ఆమెకు తెలుసునని, అయినా ఏపీ ప్రజల తరపున నిలబడే నాయకురాలు షర్మిల అన్నారు. రానున్న ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలు 5 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, చట్ట సభల్లో మీ కోసం పోరాటం చేస్తారన్నారు.

వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని, ఏపీ సీఎం జగన్ పేరెత్తకుండానే ఆయనపై విమర్శల వర్షం కురిపించారు. ఏపీకి కావల్సింది పాలకులు కాదని, ప్రశ్నించే గొంతుకలను అన్నారు. అలాగే ఢిల్లీలో ఉన్న మోదీ ఏపీని శాసించాలని అనుకుంటున్నారని అన్నారు. ఢిల్లీని అడిగి మనకు కావాల్సినవి తెచ్చుకునే నాయకులు ఇక్కడ లేరని చెప్పారు. విశాఖలో ఈ సభను చూస్తుంటే హైదరాబాద్‌లో సభ జరుగుతున్నట్టు ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఏపీలో ప్రశ్నించే గొంతుకలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు. ఆరోగ్య శ్రీ తీసుకువచ్చి చాలా మంది పేదల ప్రాణాలు కాపాడరని పేర్కొన్నారు. పేద పిల్లల చదువు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అలాగే అన్ని ఆలోచించే షర్మిల ఏపీకి వచ్చారని చెప్పారు. ఏపీ బాగుపడాలంటే ప్రశ్నించే గొంతు కావాలి. మిగతా పార్టీల నాయకులు ఎవరు ప్రశ్నించలేరన్నారు. షర్మిలకు ఆ సత్తా ఉందన్నారు.

**ఏపీలో బిజెపికి గోరి కట్టాల్సిందే...**
**సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ**

అన్ని వర్గాల వారు పనిచేస్తున్న దేవాలయం లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం మరింత ఉధృతం చేస్తామని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఈ సభలో ప్రకటించారు. ఆదాని గంజాయి స్మగ్లర్ అని భవిష్యత్తులో స్టీల్ ప్లాంట్ ను గంజాయి గోదాములు మార్చేందుకే మోదీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు పూనుకొని ప్లాంట్ భూముల్లో గంజాయి గోదాములు ఏర్పాటు చేస్తారని నారాయణ మండిపడ్డారు. దేశ రాజకీయాలు మారాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలుగు ప్రజల్ని మోసం చేస్తున్న మోడీకి గోరి కట్టాలని, తెలంగాణలో ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపికి గోరి కట్టారన్నారు. విభజన హామీలను తుంగలో తొక్కి, పోలవరం రాజధాని నిర్మాణానికి నిధులు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై ప్రశ్నించాలన్నారు.

**జగన్ను ఇంటికి పంపేందుకు ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు : వైయస్ షర్మిల**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం సీఎం జగన్ ఎందుకు ఉద్యమం చేయలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఢిల్లీకి వెళ్లే ప్రతిసారి తనను రక్షించుకోవడానికి, బాబాయిని హత్య చేసిన వారిని రక్షించుకోవడానికి జగనన్న ప్రయత్నిస్తున్నారే తప్ప ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం నోరు విప్పారా అని ప్రశ్నించారు. తమ ప్రాణాలు అడ్డువేసి అయినా సరే స్టీల్ ప్లాంట్ ను కాపాడుకొంటామని ప్రకటించారు. ఇప్పటికే గంగవరం పోర్టును అదానీకి అప్పగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేందుకు కుట్రలు పన్నుతున్నారని, క్రమంగా పరిశ్రమను నష్టాల్లోకి తీసుకెళ్లారన్నారు. ఇక్కడ పనిచేసే 30 వేల మంది కార్మికులు ఏం కావాలని ప్రశ్నించారు. పరిశ్రమను ప్రైవేటు పరం చేయొద్దని అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకొంటే సరిపోతుందా? ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని గురించి కేంద్రాన్ని పాల పక్షం, ప్రతిపక్షం ఎవరూ అడగరని , ఒక్కరంటే ఒక్కరైనా కార్మికులకు మద్దతుగా నిలిచారా అని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిద్ధం' సభలకు జగన్ రూ.600 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఆయన 'సిద్ధం' అయ్యారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ల్యాండ మైనింగ్, లిక్కర్ మాఫియానే, సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైందని, పూర్తిగా మద్య నిషేధం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనన్నారు. చివరికి ప్రభుత్వమే మద్యం విక్రయిస్తోందన్నారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా రాష్ట్రానికి ఏమైనా ఇచ్చిందా? ఒక ఊరి అభ్యర్థులను మరో ఊరికి మార్చడం ఎప్పుడూ చూడలేదని, అభ్యర్థులను బదిలీ చేయడం వైకాపాలోనే చూస్తున్నాం అని షర్మిల విమర్శించారు. ఒక ఊరిలో చెత్త మన ఊర్లో కూడా చెత్త అవుతుందన్నారు. మరోసారి రైతులను, యువతను, మహిళలను, ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి జగన్ సిద్ధమవుతున్నారని, జగన్ను ఇంటికి పంపేందుకు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. మీ వాగ్దానాలను లిక్కర్ షాపుల్లోనే నిలబెట్టుకున్నారని మండిపడ్డారు.

**బిజెపి హటావో నినాదంతో కార్మికుల పోరాటం..**
**ఎఐటియుసి నేత ఆదినారాయణ**

32 మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను త్యాగమూర్తుల రక్తం మరకలు ఇంకా ఆరకముందే ఈ స్టీల్ ప్లాంట్ ను బిజెపి ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు, స్టీల్ ప్లాంట్ గుర్తింపు సంఘం అధ్యక్షులు డి ఆదినారాయణ అన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పడినప్పటి నుండి 9 మంది ముఖ్యమంత్రులు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి చేశారని, వైయస్ జగన్ మాత్రం కనీసం పోరాట నేతలకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయిస్తే , వడ్డీ మాఫీ చేస్తే రోజుకు 10 కోట్ల లాభాలు వస్తాయని చెప్పారు. ఎనిమిది వేల మంది నిర్వాసితులకు ఇంకా ఉపాధి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# సార్వత్రిక రణభేరి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రపాలిత ప్రాంతాల్లోని 89 నియోజకవర్గాల్లో, మూడవ విడతలో మే 7న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 నియోజకవర్గాల్లో, నాల్గొవ విడతలో మే 13న 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 నియోజకవర్గాల్లో, ఐదవ విడతలో మే 20న 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో, ఆరవ విడతలో మే 25న ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 నియోజకవర్గాల్లో, ఏడవ విడతలో జూన్ 1వ తేదీనన 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడతకు నోటిఫికేషన్ మార్చి 20న, రెండో విడతకు నోటిఫికేషన్ మార్చి 28న, మూడవ విడతకు నోటిఫికేషన్ ఏప్రిల్ 12వ తేదీన, నాల్గొవ విడతకు నోటిఫికేషన్ ఏప్రిల్ 18న, ఐదవ విడతకు నోటిఫికేషన్ ఏప్రిల్ 26న, ఆరవ విడతకు నోటిఫికేషన్ ఏప్రిల్ 29న, ఏడవ విడతకు నోటిఫికేషన్ మే 7వ తేదీన జారీ చేయనున్నట్లు రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు.

**ప్రతి ఎన్నిక ఓ పరీక్ష లాంటింది**

శాంతిభద్రతల దృష్ట్యా బహుళ దశల్లో ఎన్నికలను నిర్వహించాల్సి వస్తున్నదని రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సన్నద్ధత, నిర్వహణపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల సంఘాలు, ప్రభుత్వాలతో పలు దఫాలుగా సన్నాహక సమావేశాలు జరిపామని చెప్పారు. శాంతి భద్రతలు, బలగాల మోహరింపుపై చర్చలు జరిపామన్నారు. ప్రపంచమంతా భారత్‌లో జరగబోయే ఎన్నికల వైపు చూస్తోందని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ప్రతీ ఎన్నిక ఒక పరీక్ష లాంటిదేనని, ప్రతీ పరీక్షలోనూ విజయం సాధించాలనేదీ ఇసి లక్ష్యమని రాజీవ్ కుమార్ తెలిపారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల నిర్వహణ పెద్ద సవాలు అని అభిప్రాయపడ్డారు. ఇక 2024ను ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికల సంవత్సరంగా పిలవొచ్చని అన్నారు. రెండేళ్ల నుంచి సార్వత్రిక ఎన్నికల సన్నాహాలు ప్రారంభించినట్లు చెప్పారు. దేశంలో తొలిసారి ఓటు వేయనున్న యువత 1.85 కోట్లని తెలిపారు. అలాగే 85 ఏళ్లు పైబడిన వారికి, వికలాంగులకు ఇంటి నుంచి ఓటువేసే అవకాశాన్ని కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 12 రాష్ట్రాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నట్లు వెల్లడించారు. దేశంలో మొత్తం ఓటర్లు 96.8కోట్లు కాగా, పురుషులు 49.7 కోట్లు, మహిళలు 47.1 కోట్లు, ట్రాన్స్‌జెండర్స్ 48,000, 85+ వయసు దాటిన ఓటర్లు 82 లక్షలు, 2029 మధ్య వయసున్న ఓటర్లు 19.74 కోట్లు, 18–19 మధ్య వయసున్న ఓటర్లు 1.8 కోట్లు ఉన్నట్లు రాజీవ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో 55 లక్షల ఇవిఎంలను ఉపయోగిస్తుండగా, 10.5 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1.5 కోట్ల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బంది మోహరింపజేస్తున్నారు.





| దశ | నోటిఫికేషన్ తేదీ | నామినేషన్ స్వీకరణకు చివరి తేదీ | నామినేషన్ల పరిశీలన | ఉపసంహరణకు ఆఖరు తేదీ | పోలింగ్ తేదీ |
|---|---|---|---|---|---|
| తొలి విడత | మార్చి 20 | మార్చి 27 | మార్చి 28 | మార్చి 30 | ఏప్రిల్ 19 |
| రెండో విడత | మార్చి 28 | ఏప్రిల్ 4 | ఏప్రిల్ 5 | ఏప్రిల్ 8 | ఏప్రిల్ 26 |
| మూడో విడత | ఏప్రిల్ 12 | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 20 | ఏప్రిల్ 22 | మే 7 |
| నాలుగో విడత | ఏప్రిల్ 18 | ఏప్రిల్ 25 | ఏప్రిల్ 26 | ఏప్రిల్ 29 | మే 13 |
| ఐదో విడత | ఏప్రిల్ 26 | మే 3 | మే 4 | మే 6 | మే 20 |
| ఆరో విడత | ఏప్రిల్ 29 | మే 6 | మే 7 | మే 9 | మే 25 |
| ఏడో విడత | మే 7 | మే 14 | మే 15 | మే 17 | జూన్ 1 |
| జూన్ 4న ఫలితాలు | | | | | |

పోలింగ్ రోజు నిరంతరం సమాచారం తెలుసుకుంటామన్నారు. సోషల్ మీడియా, వెబ్ కాస్టింగ్, 1950, గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా సమాచార సేకరిస్తామని, ఐదు మాధ్యమాల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారి ఉంటారని, రాష్ట్రాల మధ్య అనధికార వస్తువులు, డబ్బు రవాణా జరగకుండా నిఘా ఉంచుతామని రాజీవ్ తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దుల్లోనూ డ్రోన్ల సాయంతో నిఘా ఉంటుందన్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలు కెవైసి యాప్‌లో చూడవచ్చని, అభ్యర్థి పూర్తి వివరాలను ప్రతి ఓటరూ తెలుసుకోవచ్చని, అభ్యర్థిపై ఉన్న క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలు యాప్‌లో ఉంటాయని స్పష్టం చేశారు. తాయిలాలు, నగదు పంపిణీ జరిగితే ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, మీ సెల్‌ఫోన్ లోకేషన్‌ను బట్టి మీ ప్రాంతానికి వంద నిమిషాల్లో చేరుకుంటామన్నారు. ధన బలం, కండబలం నియంత్రణ తమ ముందున్న అతిపెద్ద సవాళ్లు అని చెప్పుకొచ్చారు. ప్రచారం,పోలింగ్, అవాంఛనీయఘటనల నియంత్రణ బాధ్యత తమపై ఉందన్నారు.

**అభ్యర్థుల ఎన్నికల ఖర్చు ఇలా..**

అరుణాచల్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్లమెంటరీ స్థానాల అభ్యర్థులు గరిష్ఠంగా రూ.95 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని ఇసి వెల్లడించింది. ఈ మూడు రాష్ట్రాలు, మిగతా కేంద్రపాలిత ప్రాంతాల అభ్యర్థులకు మాత్రం రూ.75 లక్షల పరిమితి విధించింది. ఇక, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు రూ.40లక్షలు, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28లక్షలు ఖర్చు చేసుకోవచ్చని తెలిపింది.

**రెడ్‌లైన్ దాటొద్దు.. పార్టీలకు హెచ్చరిక**

షెడ్యూల్ రాకతో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం ఉద్ధృతం చేయనున్నాయి. ఈ క్రమంలో పార్టీలు రెడ్‌లైన్ దాటొద్దని ఇసిహెచ్చరించింది. అడ్వైజరీని జారీ చేసింది ఎలాంటి విద్వేష ప్రసంగాలు చేయకూడదని, కులం, మతం ఆధారంగా ఓట్లు అడగొద్దని సూచించింది. వ్యక్తిగత జీవితం లక్ష్యంగా విమర్శలు ఉండొద్దని, ధ్రువీకరణ లేని, తప్పుదోవ పట్టించే ప్రకటనలకు దూరంగా ఉండాలని, ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టకూడదని, ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు దివ్యాంగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రచారంలో పిల్లల్ని ఉపయోగించడం నిషిద్ధమని స్పష్టం చేసింది.

**నకిలీలతో జాగ్రత్త..**

ఈ సందర్భంగా నకిలీ సమాచారంతో జాగ్రత్తగా ఉండాలని రాజీవ్ కుమార్ హెచ్చరించారు. పార్టీలు బాధ్యతాయుతమైన సోషల్ మీడియా ప్రవర్తనను కలిగి ఉండాలని, నకిలీ వార్తల మూలకారకులపై కఠినంగా వ్యవహరించాలని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## భారీగా నగదు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

అర్ధరాత్రి టౌన్ ఎసిపి ఆధ్వర్యంలో పోలీసుల బృందం తనిఖీలు నిర్వహించగా శనివారం తెల్లవారుజామున రూ.6,67,32,050 నగదు గుర్తించారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న కొద్ది గంటల ముందు పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయింది. అందులోనూ కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ కుటుంబీకులదైన ప్రతిమ మల్టీప్లెక్స్‌లో నగదు పట్టుబడడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం పెద్ద ఎత్తున నగదుతో కూడిన వాహనం ప్రతిమ మల్టీప్లెక్స్ సెల్లార్‌కు చేరుకున్నట్లు తెలిసింది. అందులో నగదును సెల్లార్‌లోని రెండు లాకర్లలోకి మార్చారు. అంతలో కరీంనగర్ పోలీసులకు సమాచారం అందడంతో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మల్టీప్లెక్స్‌కు చేరుకుని అన్ని వైపులా గేట్లకు తాళం వేసి సోదాలు చేపట్టారు. సెల్లారులోని లాకర్లు తెరిచి చూడగా భారీగా నగదు లభ్యమయింది. అక్కడున్న మేనేజర్‌ను, సిబ్బందిని విచారిస్తే తెల్లముఖం వేసుకున్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ కుటుంబ సభ్యులకు చెందిన ప్రతిమ మల్టీప్లెక్స్‌లో భారీగా నగదు పట్టుబడగా వాటికి లెక్కలు లేకపోవడంతో అనుమానాలకు తావిస్తోంది. ఆ డబ్బునంతా కాటన్ బాక్సుల్లో ప్యాకింగ్ చేసి ప్రత్యేక వాహనంలో తరలించినట్లు తెలిసింది. గదిలో కొన్ని బాక్సుల్లో నోట్ల కట్టలు దొరికాయి.. కానీ సెల్లార్‌లో బయట పది వరకు బాక్సులు తెరిచి పడేసి ఉండగా అందులో డబ్బును తరలించినట్లు తెలుస్తోంది. మొత్తం పార్టీ ఫండ్ రూ.20 కోట్లు తరలించారని, మిగిలిన అమౌంట్ మరో చోట డంప్ చేసి ఉంటారని ప్రచారం సాగుతోంది. ఆ కోణంలోనూ పోలీసులు సిసి ఫుటేజీ ఆధారంగా విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఉదయం పది గంటల తర్వాత ఐటి అధికారులు రంగంలోకి దిగారు. భారీగా నగదు పట్టుబడడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ప్రతిమ మల్టీప్లెక్స్ మేనేజర్, సిబ్బందిని విచారించారు. ఆ హోటల్ బిజినెస్, లెక్కలు, నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎలా వచ్చిందనే కోణంలో విచారణ సాగుతోంది.

**ఐటి అధికారులకు అప్పగించాం : ఎసిపి నరేందర్**

విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి ఎసిపి నరేందర్ ఆధ్వర్యంలో ఇద్దరు ఎసిపిలు, ముగ్గురు ఇన్స్‌పెక్టర్లు, ఐదుగురు సబ్ ఇన్స్‌పెక్టర్లు ఇతర సిబ్బంది మొత్తం దాదాపు 30 మంది పోలీసులు హోటల్‌పై మెరుపు దాడి తనిఖీలు చేపట్టారు. దాదాపు 8 గంటలు శ్రమించి హోటల్‌లోని అన్ని చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి సెల్లార్‌లో గల అకౌంట్స్ ఆఫీస్ రూమ్ నందు రూ.6 కోట్ల 67 లక్షల 32 వేల 50 రూపాయల నగదును గుర్తించినట్లు కరీంనగర్ ఏసిపి నరేందర్ వివరించారు. ఇట్టి నగదుకు సంబంధించి ప్రతిమ హోటల్‌కు చెందిన జనరల్ మేనేజర్ పి.రాఘవేంద్రబాబును వివరణ కోరగా సరైన సమాధానం చెప్పనందున, పట్టుబడిన నగదును వీడియో చిత్రీకరణలో పంచనామా నిర్వహించి తదుపరి ప్రక్రియ కొరకు ఐటి అదికారులకు సమాచారం అందించి అట్టి నగదును వారికి అప్పగించినట్లు తెలిపారు.

**ప్రతిమ మల్టీప్లెక్స్‌ను సీజ్ చేయాలి: యుగంధర్**

ఎన్నికల సమయంలో కోట్ల రూపాయల డబ్బులు దాచిపెట్టిన మల్టీప్లెక్స్‌ను సీజ్ చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలో ఉన్న ప్రతిమ మల్టీప్లెక్స్ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని, కోట్ల రూపాయలను అక్రమ మార్గంగా తీసుకువచ్చి ఎన్నికల్లో వాడుకొనుటకు ప్రయత్నించడం చాలా దుర్మార్గమైన చర్య అని, వెంటనే ఈ యొక్క హోటల్‌పై ఐటి శాఖ దాడులు చేసి అక్రమ ధనాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు.

## కవితకు కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

కస్టడీలోకి తీసుకుంది. శనివారంనాడు ఢిల్లీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె.నాగ్‌పాల్ ఎదుట కవితను హాజరుపరిచారు. పది రోజుల పాటు ఆమెను విచారిస్తామని, ఆ మేరకు తమకు అనుమతి ఇవ్వాలని ఇడి అధికారులు న్యాయమూర్తిని కోరారు. కానీ న్యాయమూర్తి మాత్రం కేవలం వారం రోజులు మాత్రమే కవితను ఇడి కస్టడీలో ఉండే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇ డి అధికారులు కవితను అక్రమంగా అరెస్టు చేశారని ఆమె తరపు న్యాయవాది విక్రమ్ చౌధురి వాదించారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి ఆమెను అరెస్టు చేశారని, ఇది చరిత్రలో బ్లాక్ డే గా మిగిలిపోతుందని అన్నారు. ఐతే కవితకు వ్యతిరేకంగా తగినన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని, అందుకే తాము అరెస్టు చేశామని ఇడి అధికారులు న్యాయమూర్తికి తెలియజేశారు. ఈనెల 23వ తేదీ వరకూ కవితను ఇడి అధికారులు ఈ మద్యం కేసులో విచారణ జరిపి నిజాలు, సాక్ష్యాలు రాబడతారు. ఢిల్లీ ఎక్సైజు అవినీతి కేసుకు సంబంధించిన ''సౌత్ గ్రూప్'' లో కవిత ఒక కీలకమైన సభ్యురాలుగా ఉన్నారు. ఎక్సైజు విధానాన్ని వారికి అనుకూలంగా రూపొందించినందుకుగాను ఆమ్ ఆద్మీపార్టీకి సౌత్ గ్రూప్ భారీగా ముడుపులు చెల్లించిందన్నదే ప్రధాన ఆరోపణ. నిధులను లెక్కల్లో చూపించకుండా అడ్డదారిలో తరలించారన్న ఆరోపణలపై కవిత నుండి కీలక సమాచారం రాబట్టేందుకే అదుపులోకి తీసుకున్నారు. హవాలా నియంత్రణ సమాఖ్య అధికారులు ఆమెను విచారణ చేస్తారు. అనేక ఫోన్లలో కీలక సమాచారం ఉందనీ, ఆ ఫోన్లను ధ్వంసం చేశారనీ ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. శుక్రవారం నాడు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో ఇడి అధికారులు సోదాలు చేసి అనంతరం ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇదే కేసులో శనివారంనాడు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరయ్యారు. అదే రోజున కవితను కూడా ఇడి అధికారులు రిమాండ్‌లోకి తీసుకున్నారు. కేజ్రీవాల్‌కు అధికారులు ఈ కేసులో పదే పదే సమన్లు జారీ చేసినాగానీ కోర్టుకు హాజరు కాలేదన్న కారణంగా, ప్రధాన కేసుకు సంబంధించి రెండు ఆరోపణలపై కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. కేజ్రీవాల్ ఇప్పటికి ఎనిమిదిసార్లు ఇడి సమన్లను తిరస్కరించారు. ఆప్ పార్టీ నాయకులు మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు ఇప్పటికే ఈ కేసులో జైలో ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

ప్రజాపక్షం / హైదరాబాద్ : బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. బిఎస్‌పికి గుడ్‌బై చెప్పి బిఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్, కెసిఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రవీణ్‌కుమార్, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆకస్మికంగా బిఆర్‌ఎస్‌కి చేరువయ్యారు. బిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు ప్రకటించిన రెండు రోజుల్లోనే మనసు మార్చుకొని ఆ పార్టీలోనే చేరారు. హైదరాబాద్‌లో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ నివాసంలో శనివారం నాడు ప్రవీణ్‌కుమార్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించారు. చాలా బాధతో బిఎస్‌పికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. మాయావతి ఆశీర్వాదంతో నల్లగొడ సభలో బిఎస్‌పిలో చేరానని, తాను 4,000 గ్రామాల్లో పర్యటనలు చేశానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థిగా తాను పోటీ చేయడమే కాకుండా 107 అభ్యర్థులను బరిలో నిలిపానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ,కాంగ్రెస్ పార్టీలతో కాకుండా ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని భావించామని, అందరితో చర్చించి బిఆర్‌ఎస్,బిఎస్‌పి పొత్తుపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

దేశంలో బిజెపి గెలుపొందితే రాజ్యాంగం రద్దు చేస్తామని అంటున్నారని, తమకు కెసిఆర్ రెండు సీట్లు కేటాయించారని, బిఎస్‌పి జాతీయ నాయకత్వం సైతం అంగీకరించిందన్నారు. బిఆర్‌ఎస్,బిఎస్‌పి పొత్తు నచ్చని బిజెపి ఒత్తిడి తీసుకువచ్చి బిఎస్‌పితో పొత్తును రద్దు చేయించారని ఆరోపించారు. తనకు బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన మాయావతికి ధన్యవాదాలు అని, ఎన్నటికీ బహుజన వాదాన్ని వీడబోనని అన్నారు.తెలంగాణ ప్రయోజనాల కోసమే నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. కెసిఆర్‌కు పొత్తుపై మాట ఇచ్చానని, అందుకే మాట తప్పబోనని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కెసిఆర్ తో చర్చించానని, రాబోయే రోజుల్లో కెసిఆర్ తో,బిఆర్‌ఎస్ పార్టీతో కలిసి పని చేస్తానని ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు.




## 84శాతం మహిళలకు వ్యవసాయమే జీవనాధారం

### విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్: ''వ్యవసాయం పురుషాధిక్య రంగం అని విస్తృతంగా అపోహ ఉన్నప్పటికీ, మన దేశంలో ఉన్న గణాంకాలు భిన్నమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. గ్రామీణ భారతదేశంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మహిళల శాతం 84 శాతం వరకు ఉన్నారు. భారతదేశంలో, 86.1 మిలియన్ల మంది మహిళలు, దేశంలోని మొత్తం మహిళా కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయంలో ఉపాధి పొందుతున్నారు. మరోవైపు, అగ్రిబిజినెస్‌లలో కూడా, పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. భారత వ్యవసాయంలో మహిళల కీలకమైన పాత్రను వెల్లడించేందుకు చర్యలు తీసుకోవాలి'' అని 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు ప్రకటించింది. భారతదేశ వ్యవసాయ రంగంలో మహిళల కీలక పాత్రను గుర్తించడానికి, ఆలోచనాత్మక సంభాషణలలో పాల్గొనాలనే లక్ష్యంతో గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ (జిఎవిఎల్) 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు శనివారం నిర్వహించింది. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ నిసాబా గోద్రెజ్, జిఎవిఎల్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఓఓ బుర్జిస్ గోద్రెజ్, ఓపెన్ సీక్రెట్ సిఈఓ అహనా గౌతమ్, ఐఐఎం అహ్మదాబాద్‌లోని జెండర్ సెంటర్ చైర్ ప్రొఫెసర్ విద్యా వేమిరెడ్డి, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఈఓ డాక్టర్ సతేంద్ర ఆర్య, నివియా మేనేజింగ్ డైరెక్టర్ గీతిక మెహతా, నిపుణుడు ఇరీనా విట్టల్, ఓమ్నివోర్ వెంచర్ పార్టనర్ శిల్పా దివేకర్ నీరులా పాల్గొన్నారు. జిఎవిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి మహిళా రైతులు అపారమైన సహకారం అందిస్తున్నప్పటికీ, వారికి అవసరమైన వనరులు లేవని, అందువల్ల మనం బిలియన్లకు పైగా ప్రజలకు ఆహారం ఇవ్వాల్సిన దేశంలో, వ్యవసాయ క్షేత్రాలలోనే కాకుండా వ్యవసాయవ్యాపారాలలో కూడా మహిళలను ప్రోత్సహించడానికి అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థను సృష్టించాలన్నారు.

## సికిందరాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో లాస్య నందిత సోదరి నివేదిత పోటీ

ప్రజాపక్షం / హైదరాబాద్ : సికిందరాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని మరణించిన ఎంఎల్‌ఎ లాస్య నందిత సోదరి నివేదిత తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి సాయన్నకు మద్దతుగా నిలిచిన కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు తన సోదరి లాస్య నందితను సైతం గెలిపించారని చెప్పారు. దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమెను కోల్పోయామని, ఇప్పుడు ఉప ఎన్నికలో తనను నిలబడాల్సిందిగా స్థానిక నేతలు, కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారని నివేదిత అన్నారు. వారి మేరకు తాను ఈ ఉప ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. ఈ విషయమై త్వరలోనే బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌ను కలుస్తానని వెల్లడించారు.

## 'పీపుల్స్ మార్చ్' వార్షిక సంబురాలు

### భట్టి విక్రమార్క కు పలువురు శుభాకాంక్షలు

ప్రజాపక్షం /హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర స్ఫూర్తితో తెలంగాణలో నాటి సిఎల్‌పి నేతగా భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు శనివారంతో సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో పాదయాత్ర యాదిలో ఏడాది సంబురాలు ఘనంగా జరిగాయి. నాటి పాదయాత్రికుడు, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజాభవన్‌కు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సాగిన పాదయాత్ర విషయాలను, విశేషాలను ఈసందర్భంగా నెమరవేసుకున్నారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి ధన్యవాదాలు తెలిపారు. భట్టి విక్రమార్కకు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. వైరా ఎంఎల్‌ఎ మాలోతు రాందాసు నాయక్, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్, స్థానికి సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# నాలుగవ విడతలో తెలంగాణ పోలింగ్ వంతు

ప్రజాపక్షం/హైదరాబాద్:లోక్‌సభ ఎన్నికల నగరా మోగిన నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయం మరింత వేడెక్కింది. దేశ వ్యాప్తంగా ఏడు విడతల వారిగా ఎన్నికలు జరుగుతుండగా, తెలంగాణ రాష్ట్రంలో నాలుగవ విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. మే 13న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 18న లోక్‌సభ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి గడువు ఏప్రిల్ 25వ తేదితో ముగియనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో సింహభాగం సీట్లను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్, ఉన్న సిట్టింగ్ స్థానాలతో పాటు మరిన్ని సీట్లు దక్కించుకోవాలని కేంద్రంలోని బిజెపి, ఉనికిని కపాడుకునేందుకు బిఆర్‌ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల క్రమంలో బిఆర్‌ఎస్‌కు చెందిన వరంగల్ సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్, అంతకుముందు



బిజెపికి చెందిన సీనియ్ నేత, మాజీ ఎంపి జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రోడ్‌షో, నాగర్‌కర్నూల్‌లో బహిరంగ సభలో పాల్గొన్నారు. కవిత అరెస్ట్‌తో బిఆర్‌ఎస్ నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. షెడ్యూల్ వచ్చిన రోజు రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలలో ఎంపి అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే బిజెపి మాత్రం ఇతర పార్టీలకు చెందిన నేతలకే లోక్‌సభ ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు మొగ్గుచూపుతోందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయ. క్షేత్రస్థాయిలో తాము బలంగా ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ ఇటీవల బిఆర్‌ఎస్ నుండి చేరిన నేతలనే ఎంపి అభ్యర్థులుగా బిజెపి ప్రకటించిన విషయం తెలిసిందే. మరో వైపు బిఆర్‌ఎస్ ఉన్న ముఖ్యనేతలను కాపాడుకునే పనిలో నిమగ్నమైంది.

తాజా రాజకీయ పరిణామాల్లో ఎంపిగా పోటీ చేసేందుకు ఆ పార్టీనేతలు, కొందరు సిట్టింగ్‌లు అనాసక్తి చూపుతున్నారు. దీంతో చివరి నిమిషంలో అభ్యర్థుల పేర్లలో మార్పులు జరుగుతున్నాయని ఆపార్టీలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం లోక్‌సభ నియోజకవర్గాల వారిగా వ్యూహాత్మంకగా ముందుకెళ్తోంది. కాంగ్రెస్ పాలనకు లోక్‌సభ ఎన్నికలను ఒక రిఫరెండంగా తీసుకుంటామని ఇది వరకే ప్రకటించిన కాంగ్రెస్, ఆ దిశగా అడుగులో వేస్తోంది. ముఖ్యంగా ఆరు గ్యారంటీ అమలు, ఉద్యోగాల నియామకం, ప్రజాపాలన పలు అంశాలను కాంగ్రెస్ బలంగా క్షేత్రస్థాయిలో చర్చకు పెట్టింది. రాష్ట్ర విభజన హామీలను పదేళ్ల కాలంలో అమలు చేయడంలో కేంద్రంలోని బిజెపి వైఫల్యం చెందిందని, పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని, రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టిందని, గత ప్రభుత్వ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్తోంది.

### 17 ఎంపి స్థానాలు

రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో 12 జనరల్, మూడు ఎస్‌సి, రెండు ఎస్‌టి స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 వరకు 3,29,95,735 ఓటర్లు ఉన్నారు. ఇందులో 9,20,388 మంది కొత్త ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో 35,356 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఇందులో పట్టణంలో 14,379, గ్రామీణ ప్రాంతాల్లో 20,977 కేంద్రా లు ఉన్నాయి.

**ఓటర్లు**

పురుష ఓటర్లు :1,64,08,319
మహిళా ఓటర్లు : 1,65,84,687
టిజి : 2,729
మొత్తం ఓటర్లు : 3,29,95,735

### మే 13న కంటోన్మెంట్ ఉపఎన్నిక

ఏప్రిల్ 18న నోటిఫికేషన్ * జూన్ 4న ఓట్ల లెక్కింపు

ప్రజాపక్షం/హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ ఉప ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదలైంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరగనుంది. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మే 13న పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 25వ తేది నామినేషన్ దాఖలుకు చివరి తేదీ కాగా, మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ఇటీవల సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎంఎల్‌ఎ లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

# కారు కకావికలం

## ఎన్నికల ముంగిట ఎదురుదెబ్బలు

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ నేడు కకా వికలు అవుతున్నది. పార్లమెంటు ఎన్నికల ముంగిట బీఆర్‌ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు అందరూ కారును దిగి వెలుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలువురలు సిట్టింగ్ ఎంపీలు ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్, బీజేపీలో చేరగా తాజాగా వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ లు తగులుతున్నాయి. పలు మున్సిపాలీటీలలో చైర్మన్‌లు సహా కౌన్సిలర్లందరూ అధికార కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి జిల్లాకు చెందిన స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ ఎంపి సీతారామ్ నాయక్, డీసీసీబి చైర్మన్ మార్నేని రవిందర్ రావుతో సహా పలువురు ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌ను వీడారు. తాజాగా సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ కూడా అదే బాటలో నడిచి కాంగ్రెస్‌లో ఆదివారం చేరారు. గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్‌లోనూ పలువురు కార్పోరేటర్లు, నాయకులు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరగా ప్రస్తుతం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మిగిలిన వారు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దమయ్యారు. మరోవైపు నగర మేయర్ గుండు సుధారాణి కూడా చేరనున్నట్లు తెలుస్తున్నది. అయితే ఆమె రాకను కొందరు కార్పోరేటర్లు వ్యతిరేఖిస్తున్నారని తెలియడంతో సిఎం రేవంత్ రెడ్డి వారికి నచ్చజెప్పినట్లు సమాచారం. కాగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేశ్ బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ బీజేపీ టికెట్‌ను ఆరూరికి ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ మార్పుపై కొద్ది రోజుల నుంచి ఆరూరి అసంతృప్తితో ఉన్నారనే వార్తల నేపథ్యంలో ఆయన కారు దిగి కమలం పార్టీలో చేరడానికి మొగ్గ చూపుతూ హన్మకొండలో ప్రెస్ మీట్ పెట్టగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు రమేష్‌ను హైదరాబాద్‌కు కేసిఆర్ వద్దకు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. తాజాగా ఆరూరి రమేశ్‌కు వరంగల్ బీజెపి టికెట్ ఇస్తామని చెప్పడంతో పార్టీ మార్పు తప్పనిసరిగా తెలుస్తున్నది. వరంగల్ పార్లమెంట్ సీటును స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు ప్రకటించడంతో ఆరూరి రమేష్ బీజేపి వైపు వెళుతున్నట్లు చెబుతున్నారు. కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ సీటును ప్రకటించడం పార్టీలోని మరో వర్గంలో తీవ్ర విభేదాలుకు దారి తీసింది. ఈ క్రమంలోనే వరంగల్ సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దమయ్యారు. అలాగే బీఆర్‌ఎస్‌లోని ఉద్యమకారులు, మాజీ కార్పోరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు గురువారం సమావేశమై తమ నిరసనను వెళ్లబుచ్చారు. ఉద్యమకారులలో ఎవరో ఒకరికి వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను ఇవ్వాలని, వేని పక్షంలో తమ వ్యతిరేఖతను చూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ముంగిన బీఆర్‌ఎస్ పార్టీలో అయోమయం నెలకొంది. ఎవరు పార్టీలో కొనసాగుతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది.





## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ వరంగల్ సిట్టింగ్ ఎంపి దయాకర్

ప్రజాపక్షం/ హైదరాబాద్ : బిఆర్‌ఎస్ వరంగల్ సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ శనివారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయనకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు, సిఎం రేవంత్ రెడ్డి అదేశాలమేరకు గాంధీభవన్ లో ఎంపి పసునూరి దయాకర్‌ను కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చాలా మంది మారడానికి సిద్ధంగా ఉన్నా కెసిఆర్ వాళ్ళను బెదిరించి రానివ్వకుండా ఆపారని, తెలంగాణలో ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్‌ఎస్ లో సమస్య వస్తే ప్రజలు ఎక్కడికి వెళ్ళాలో తెలియదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులందరికి అందుబాటులో ఉన్నదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లో అమలు చేసిందని చెప్పారు. పసునూరి దయాకర్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం మంచి పరిణామమని చెప్పారు.



**కనీసం ఎంపికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదు : పసునూరి**

అందరు ఎంపిలకు ప్రోటోకాల్ ఇచ్చి తనకు ఎంపిగా తనకు ఇవ్వలేదని అవమానించారని ఎంపి పసునూరి దయాకర్ తెలిపారు. గత 23 ఏండ్ల నుండి ఉద్యమం లో కార్యకర్తగా పని చేశానని, రెండు సార్లు ఎంపిగా గెలిచినట్లు తెలిపారు. మంత్రి కొండ సురేఖ దగ్గర క్రమశిక్షణ గల కార్య కర్తగా పని చేశానని ,కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తోందని, అందుకే ఆకర్షితుడిని అయ్యానని చెప్పారు. రేవంత్ రెడ్డి 30 ఏళ్ళ నుండి తనకు మిత్రుడని, ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందని వెల్లడించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం కలిగిందని, బిఆర్‌ఎస్ లో 13 ఏళ్ళ నుండి ఉన్నానని చెప్పారు. కెసిఆర్ ఉద్యమంతో సంబంధం లేని కడియం శ్రీహరి కూతురుకు ఎంపి టికెట్ ఇచ్చారని, వరంగల్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, కడియం శ్రీహరి పార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తనకు సమాచారం లేకుండా పార్టీ మీటింగ్ లు పెట్టారని, తనపై వివక్షత చూపించారని, వరంగల్ ఏమి కార్యక్రమాలకు పోవాలని తాను అనుమతి తీసుకోవాలా, కాంగ్రెస్ లో స్వేచ్ఛ గల కార్యకర్తగా పనిచేస్తానని చెప్పారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి ధనసరి సీతక్క అన్నారు.

శనివారం ములుగు మండలం లోని జగ్గన్నపేట గ్రామంలో రూ.10లక్షలతో సిసి రోడ్డు, రూ.10లక్షలతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, చిన్న గుంటూరుపల్లెలో రూ.5లక్షలతో సిసి రోడ్లు, కాసిందేవిపేట గ్రామంలో రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేట, బూర్గుపేట గ్రామం మధ్యలో ఉన్న బొదర వాగుపై కోటి పదిహేను లక్షల రూపాయల నిధులతో హైలెవెల్ నూతన వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకు స్థాపన చేశారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో ములుగు 104, గోవిందరావుపేట 45, వెంకటాపూర్ 77, మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. తదుపరి గ్రామీణ మంచినీటి సరఫరా విభాగంచే జిల్లాలోని గ్రామ పంచాయతీ సెక్రటరీలకు త్రాగునీటి పరీక్ష పరికరాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నా రు. ఇప్పటికే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అందించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10లక్షలకు పెంచడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగిందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

రాబోయే వేసవి కాలంలో జిల్లా ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా ముందస్తు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ పరిధిలోని ఓహెచ్ఎస్ఆర్‌లలోని నీటిని పరీక్షించి వాటర్ విడుదల చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, ఎంపిపి గంద్రకోట శ్రీదేవి, రజిత, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను కాపాడేందుకు పోరాడతాం

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయక కార్యదర్శి గ్యార నరేష్

ప్రజాపక్షం/హైదరాబాద్ : సర్దార్ భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను కాపాడేందుకు పోరాడుతామని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయక కార్యదర్శి గ్యార నరేష్ అన్నారు. ఎఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 23న భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్యార నరేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను కాపాడేందుకు కృషి చేస్తామన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. కుల మత ప్రాంత భేదాలు లేకుండా సమాజంలో అందరూ సమానమే అనే భావన అందరిలో రావాలన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేసి, అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని విద్యార్థులకు గుర్తు చేశారు.



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి వస్తారని, ఈ అవకాశం కార్పొరేట్ పాఠశాలలో ఉండదన్నారు. ఈనెల 18న ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచిగా పరీక్షలు రాయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్, సహాయ కార్యదర్శి రఘు, ఒయు కార్యదర్శి సత్య, పాఠశాల ప్రధానోపాధ్యయులు స్వరూప, ఉపాధ్యాయులు కిషోర్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public and concerned are hereby informed that, our client **Sri. Munnuri Sanghaiah, So, Late Sri. M. Ananthaiah,** Aged about 64 years, R/o EWS-1152, KPHB Colony, III Phase, Kukatpally, Hyderabad - 500085 states that he is the absolute and exclusive owner and possessor of a valuable house property bearing House No. EWS-1152, the full property acquired and constructed building by him situated at: Near Temple Bus Stop. KPHB Colony, III Phase, Kukatpally, Hyderabad-500085, [Hereinafter referred as 'Schedule of Property']

Whereas, it has come to my attention that my client's elder son, **Mr. Munnuri Ravi Kumar,** along with his brother-in-law and other members, have made false and malicious claims and threats regarding the ownership of this property against my client. I wish to emphasize that my client has not executed or signed any documents, such as an Agreement of Sale. Mortgage Deeds. Promissory Notes, or any other monetary deals, relating to the said schedule of property. Furthermore, a few months ago, **Mr. Munnuri Ravi Kumar** and his associates took advantage of my client's intoxicated state and forcibly obtained his signatures on certain papers. Additionally. the original title deed and other important documents were taken without my client's knowledge or consent. My client is illiterate and has no responsibility for any claims made by **Mr. Munnuri Ravi Kumar** or his associates. Any alleged agreements or transactions are fraudulent and void. I demand the immediate return of all original title deed documents and other vital papers to my client. My client has received threats and faces a threat to his life from **Mr. Munnuri Ravi Kumar** and his men. I hold them solely responsible for any harm that may come to my client. I further declare that my client is not indebted or under any obligation to **Mr. Munnuri Ravi Kumar** or any other parties. Since the Schedule of Property is self acquired, anyone including legal heirs has any right, interest on the said schedule of property. **Mr. Munnuri Ravi Kumar** and his men (whoever may be) are solely responsible for any harm that may come to my client. Therefore it is informed the public and concerned persons that my client is not at all responsible and liable for any monitory or fraudulent claims by **Mr. Munnuri Ravi Kumar** or by his agents against my client and my client declaring that forcibly obtained signatures on the documents when my client was in intoxicated state are null and void and shall have no validity of transaction at any stage, by means and anywhere. Still if **Mr. Munnuri Ravi Kumar** or through his agents or any person or persons encourage and entertain the illegal and false transactions through the above mentioned documents, there shall be strict legal action against them at their own costs and legal consequences.

**RV Prrassad, Advocate**
**M/s RVAD LAW CHAMBER**
RV PRRASSAD & ASSOCIATES
ADVOCATES
Phone: 8501989145
**Place: Kukatpally**
**Date: 17.03.2024**

పాపకార్న్

# పర్యావరణ హితం.. కొండచిలువల పెంపకం



మాంసాహారుల కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకం మనకు తెలిసిందే. వీటితోపాటు బీఫ్ ఉత్పత్తి కోసం ఆవులు, ఎద్దులను పెంచేవారు ఉన్నారు. అయితే, వీటి స్థానంలోనే కొండచిలువల పెంపకాన్ని మొదలు పెట్టమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. బీఫ్ నుంచి కేవలం 100 గ్రాముల ప్రొటీన్ ఉత్పత్తయితే, ఏకంగా 49.89 కిలోల కార్బన్‌డయాక్సైడ్ విడుదలవుతుంది. ఇది పర్యావరణానికి హానికరం. అందుకే బీఫ్‌కు ప్రత్యామ్నాయంగా కొండచిలువ మాంసం తినవచ్చన్నది అంతర్జాతీయ పరిశోధకుల బృందం అభిప్రాయం. కొండచిలువ మాసం అతి తక్కువ పరిమాణంలో కార్బన్‌డయాక్సైడ్‌ను విడుదల చేస్తాయని, కాబట్టి, బీఫ్ బదులు పైథాన్ మాసం తినాలని ఈ బృందం హితవు పలుకుతున్నది. కొండచిలువలకు ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయని ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ స్నేక్ స్పెషలిస్ట్ గ్రూప్ చైర్ డాక్టర్ నాటుష్ అంటున్నాడు. ఆయన అభిప్రాయం ప్రకారం, కొండచిలువలు నీరు లేకుండా దాదాపు నెల రోజులు జీవించగలవు. ఉదయాన్నే పొలుసుల మీద అమర్చే నీటి నుండి ఇవి బతుకుతాయి. ఇవి దాదాపు ఒక సంవత్సరం పాటు తినకుండానే ఉంటాయి. ఈ సరీసృపాలు తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను ఉత్పత్తి చేస్తాయి కాబట్టి తీవ్రమైన వాతావరణ పరిస్థితులను సృష్టించే అవకాశం లేదు. అంతేగాక, బర్డ్ ఫ్లూ లేదా కొవిడ్ 19 వంటి వ్యాధులు పైథాన్‌ల వల్ల వ్యాప్తికావు. వీటిని ఆహారంగా తీసుకుంటే, అధిక శాతంలో ప్రొటీన్లు లభిస్తాయి. రెండు రకాల పైథాన్లు వేగంగా పెరుగుతాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు రోజుకు 46 గ్రాముల వరకు ఇవి పెరుగుతాయని అంచనా. కాబట్టి, లాభసాటి వ్యాపారమైన మైథాన్ పెంపకం ఒక పరిశ్రమగా వృద్ధి చెందే అవకాశాలు లేకపోలేదు.

## ప్రయోగశాలల్లో బాక్టీరియా సృష్టి!

బాక్టీరియాను టెలిస్కోప్ వంటి పరికరాలతో గుర్తించవచ్చు.గానీ.. ప్రయోగశాలల్లో సృష్టించవచ్చా? ఈ ప్రశ్నకు చాలా మంది కాదనే సమాధానం ఇస్తారు. కానీ, అమెరికా శాస్త్రవేత్త క్రేయింగ్ వెంటర్ ఇది సాధ్యమేనని నిరూపించాడు. ప్రయోగశాలలో కృత్రిమ బాక్టీరియాకు పురుడు పోసి, సృష్టికి ప్రతిసృష్టి సాధ్యమని నిరూపించాడు. ప్రకృతిని అతి ప్రాథమిక కణాలుగా బాక్టీరియాను పేర్కోవచ్చు. జీవం ఏర్ప



డినప్పటి తొలి దశగా కూడా బాక్టీరియా ఆవిర్భావాన్ని చెప్పవచ్చు. సృష్టిలో అనేక క్రియలను బాక్టీరియానే శాసిస్తాయన్నది మనకు తెలిసిన విషయమే. కొన్ని రకాల బ్యాక్టీరియా అగ్ని గుండాల్లోనూ జీవించగలిగితే, మరికొన్ని మంచుగడ్డల మధ్య కూడా బతికే ఉంతటుంది. వెంటర్ ఈ స్థాయి బాక్టీరియాను కనిపెట్టలేకపోయినా, కృత్రిమ బాక్టీరియా సృష్టికి శ్రీకారం చుట్టాడు. అతను తయారు చేసిన బాక్టీరియా కేవలం ప్రయోగశాలల్లో మాత్రమే జీవిస్తుంది. దీనిని సృష్టించడానికి వెంటర్ అత్యాధునిక సింథటిక్ బయాలజీ టెక్నాలజీని ఉపయోగించుకున్నాడు. బయోటెక్నాలజీలో ఓ అద్భుత ప్రక్రియగా పేర్కొనే జీవ సంశ్లేషణను ఆధారంగా చేసుకున్నాడు. ఈ టెక్నిక్‌తోనే జీవోద్భవం సాధ్యమయిందని వెంటర్ అంటున్నారు. బాక్టీరియా సింథసిస్ ప్రక్రియ వేగవంతమైతే, బయో కెమిస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తథ్యం. ఒక జీవకణంలోని కేంద్రకంలో జతలకొద్దీ క్రోమోజోములు ఉంటాయి. వీటిలో డిఎన్‌ఎ కణాలుంటయి. ఈ డిఎన్‌ఎ కణాల్లోనే జన్యునిర్మాణం మొత్తం ఇమిడి ఉంటుంది. డిఎన్‌ఎ రెండు పోగులతో మెలితిరిగిన నిచ్చెలా కనిపిస్తుంది. ఆ నిచ్చెనలో మెట్లలా ఉండే ఈ తంతువులను, అడినీన్, థైమిన్, గ్వానిన్, సైటోసిన్ అనే నాలుగు రకాలుగా విభజిస్తారు. ఇవి డిఎన్‌ఎ పోగులపై జతలుజతలగా ఉంటయి. సైటోసిన్‌తో గ్వానిన్, అడినీన్ జత కడుడతాయి. ఈ తంతువులు కణద్రవ్యం అంతటా ఉంటయి. వీటిని రైబోజోమ్‌లు అనే కణాంగాలు ఉత్పత్తి చేస్తాయి. డిఎన్‌ఎలో ఉన్న రెండు పోగులు న్యూక్లియోజ్ ఎంజైమ్‌ల సాయంతో రెండు పోగులుగా విడిపోతాయి. వీటిపై ఉన్న అడినీన్, థైమిన్‌లు మొత్తం జీవద్రవ్యంలో విడిగా ఉన్న పోగులతో జతకట్టి ఓ కొత్త డిఎన్‌ఎ పోగు తయారవుతుంది. ఇలా ఒక కణంలో ఒకేసారి కొన్ని వేల పోగులు తయారవుతుంటయి. జీన్ పోగుల పైనే జీవచర్యలన్నీ నియంత్రించబడి ఉంటాయి. ఆ స్పెషల్ కోడ్‌నే జీనోమ్ అని అంటారు. మనిషిలాంటి అభివృద్ధి చెందిన జంతువుల్లో కొన్ని లక్షల జీవక్రియలు ఉంటయి. కానీ బాక్టీరియా లాంటి ప్రాథమిక జీవుల్లో తక్కువ జీవక్రియలే ఉంటయి. కాబట్టి అక్కడి జీన్ కోడ్ చాలా అతి సామాన్యంగా ఉంటుంది. దీన్ని అధ్యయనం చేయడం చాలా తేలిక. వెంటర్ కూడా బాక్టీరియాలో ఉన్న జీన్ కోడ్‌ను కాపీ కొట్టాడు. అలాంటి జీన్‌కోడ్‌తో ఉన్న డిఎన్‌ఎను తన లాబ్‌లో సృష్టించాడు. కొన్న ప్రత్యేకపరిస్థితుల మధ్య లాబ్‌లో సిద్ధం చేసిన బాక్టీరియా కణంలోని డిఎన్‌ఎ పోగులను తొలగించి, దాని స్థానంలో తాను సృష్టించిన డిఎన్‌ఎ పోగును వెంటర్ చొప్పించాడు. ఆశ్చర్యంగా ఆ బ్యాక్టీరియా వెంటర్ సృష్టించిన డిఎన్‌ఎ కోడ్ ప్రకారం ప్రవర్తించింది. కణ విభజన, శ్వాసక్రియ వంటి జీవక్రియలతో బాటు ప్రత్యుత్పత్తి వంటి క్రియలు కూడా విజయవంతమయ్యాయి. అంటే వాంఛిత లక్షణాలున్న బాక్టీరియాను సృష్టిచుకోవడం సాధ్యమేనని వెంటర్ ప్రయోగం రుజువు చేసింది. ఇదే టెక్నాలజీని ఉపయోగించి భవిష్యత్తులో వాక్సిన్లను, కాలుష్య నివారణ బాక్టీరియాను, ఎయిడ్స్ లాంటి మందులకు లొంగని వైరస్‌ను తినే బ్యాక్టీరియాను కూడా సృష్టించి మానవ కళ్యాణానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడాలని ప్రపంచ శాస్త్రవేత్తలు ఆశిసున్నారు. వారి అంచనాల మేరకు కృత్రిమ బాక్టీరియా పని చేస్తుందనే ఆశిద్దాం.

## చెవులే శ్రవణ సెన్సార్లు

మనం చెవులతో 20 హెచ్‌జెడ్ నుండి కె హెచ్‌జెడ్ వరకు పౌనఃపున్యం (ఫ్రీక్వెన్సీల) శబ్దాలను వింటాం. ముఖానికి ఎడమ, కుడి స్థానాల్లో ఒక్కో చెవి ఉండటం వల్ల ధ్వని వచ్చే దిశను గుర్తించి స్టీరియోఫోనిక్‌గా మరిణామం చెంది సంగీతాన్ని కూడా ఆస్వాదిస్తున్నాం. చెవిలో మూడు ప్రధాన భాగాలుంటాయి. అవి వరుసగా, బయటచెవి (ఇది చెవిగా కనిపించే భాగం), మధ్య చెవి, లోపలి చెవి. బయటచెవి, మధ్య చెవి, మధ్యలో కర్ణభేరి, శంకాకారపు పొర (సెప్టం) ఉంటుంది. ఇది బయటి చెవి, మధ్య చెవి మధ్య ఒక పలుచని సరిహద్దులా కనిపిస్తుంది. బయటి చెవి బయటి వాతావరణానికి బహిర్గతమవుతుంది. మధ్య చెవి



యూస్టాషైన్ కెనాల్ అని పిలువబడే ఒక కుహరం ద్వా నోటిలోని సప్తపద (ఫిరింజయల్) ప్రాంతానికి అనుసంధానమైన ఉంటుంది. విమానంలోను లేదా ఎత్తయిన ప్రాంతంలోను మన చెవికి రెండు వాతావరణాలుంటాయి. ఒకటి బాహ్యావాతావరణ పీడనంతో బయటి చెవి ఉండగా నోటి కుహరం నందున్న పుపుస నాళం (శ్వాసనాళం)లో సాధారణ పీడనంతో మధ్య చెవి ఉంటుంది. ఈ రెండు ఒత్తిళ్లు (ఒత్తిడి విలువలు, చుట్టూ ఉన్న పరిస్థితి) ఉంటే ఆ కర్ణభేరి ఐసోబారిక్ (సమపీడన) స్థితిలో ఉందంటారు. సాధారణంగా మన నోటిలో పీడనం వాతావరణ పీడనం లాగానే ఉంటుంది. ప్రయాణ సమయాల్లో మామూలుగా మనం నోరు మూసుకుని ఉంటాం. నోరు మూసుకున్నప్పటికీ శ్వాసక్రియ కోసం నాసికా రంధ్రాలు గొంతుతో అనుసంధానించి ఉంటాయి. అందువల్ల బాహ్య చెవి, మధ్య చెవి సాధారణంగా ఐసోబారిక్ స్థితిలో ఉంటాయి. మనం ప్రయాణంలో ఉన్నప్పుడు ముఖ్యంగా విమాన ప్రయాణ సమయంలో, నోటి అంతర్గత (ఊపిరితిత్తుల సాధారణ పీడనం) బాహ్య పీడనానికి భిన్నంగా ఉండే పరిస్థితులు ఏర్పడతాయి. సాధారణంగా లోపలికి గాలి రాకుండా కిటికీలు మూసి ఉన్న వాహనాలలో, లోపలి పీడనాల్లో అప్పుడప్పుడు మార్పులు వస్తాయి. ఇలాంటి సమయాల్లో కర్ణభేరికి అటు ఇటు పీడనాలు వేర్వేరుగా ఉండడం వల్ల అధిక పీడనం వైపు నుంచి అల్ప పీడనం వైపుకు పలుచని కర్ణభేరిపై వత్తిడి ఏర్పడి శబ్దం వస్తుంటుంది. మనం నోరు తెరువగానే తిరిగి రెండు వైపులా పీడనాలు సమానం కావడంతో తిరిగి కర్ణభేరి యథాస్థానానికి వస్తుంది. అపుడు కూడా క్రిక్ అన్నట్టుగా సున్నితమైన శబ్దం చెవిలో వస్తుంది. జలుబు లేదా ఇతర శ్వాసకోశ సంబంధిత కారణాల వల్ల కూడా చెవిలో శబ్దం రావడానికి వీలుంది.

## ప్రమాదంలో మహాసముద్రం



అట్లాంటిక్ మహాసముద్రం ప్రమాదం అంచున నిలిచింది. వాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం ఈ మహాసముద్రం నిరంతరం వేడెక్కుతున్నది. జిబ్రాల్టర్ జలసంధి కింద, 'రింగ్ ఆఫ్ ఫైర్'ను ప్రేరేపించే సబ్‌డక్షన్ జోన్ కొంతకాలంగా ఉష్ణాన్ని విడుదల చేస్తున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే, భవిష్యత్ తరాలకు అట్లాంటిక్ మహాసముద్రం ఒక ఉష్ణ కాసారంగా దర్శనమిస్తుంది. నిన్నమొన్నటి వరకూ ఈ సబ్‌డక్షన్ జోన్ నిద్రాణ స్థితిలో ఉందని శాస్త్రవేలు భావించారు. కానీ, అనూహ్యంగా అది చైతన్యవంతంగా ఉందని ఇటీవలే గుర్తించారు. భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలను ప్రేరేపించిన టెక్టోనిక్ ప్లేట్ ఉన్న ప్రాంతాన్ని సబ్‌డక్షన్ జోన్‌గా పేర్కొంటారు. జిబ్రాల్టర్ కింద ఉన్న ఈ జోన్‌ను జిబ్రాల్టర్ ఆర్క్ అని కూడా పిలుస్తారు. ఇది 30 మిలియన్ సంవత్సరాలుగా పశ్చిమ దిశగా ఉందని అంచనా. దీని కదలిక 5 మిలియన్ సంవత్సరాల క్రితమే నిలిచిపోయిందని పరిశోధకులు ఒక నిర్ధారణకు వచ్చారు. కానీ, ఇది మళ్లీ చైతన్యవంతమవుతున్నదని అత్యాధునిక సాంకేతిక పరికరాలతో జరిపిన పరిశోధల ద్వారా కనుకొన్నారు. ఈ మార్పు వల్ల ఇప్పటికిప్పుడే ఎలాంటి ప్రమాదం లేదు. 20 మిలియన్ సంవత్సరాల్లో అగ్ని పర్వతాలు పేలి, అట్లాంటిక్ మహాసముద్రం పూర్తిగా సలసలకాగే మడుగుగా మారిపోతుంది. ఈ పేలుళ్లు, ప్రకంపనలను 'సబ్‌డక్షన్ దండయాత్ర' అంటారు. ఇలాంటి దండయాత్ర తరచు జరుగుతునే ఉంటాయి. కానీ, రింగ్ ఆఫ్ ఫైర్ క్రియాశీలకమైతే, పరిస్థితులు దారుణంగా ఉంటాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఏదిఏమైనా, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే, ప్రకృతి విలయాలు, విధ్వంసాలు తప్పవన్నది సత్యం.

# ఇక ఇసిఐదే బాధ్యత

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, లోక్‌సభ ఎన్నికల నగరా మోగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీల కార్యకలాపాలను పరిశీలిస్తూ, ఎన్నికల తీరుతెన్నులను పర్యవేక్షిస్తూ, పాదర్శకంగా పోలింగ్ జరిపించే బాధ్యత ఇప్పుడు భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)పై ఉంది. ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న విద్వేష ప్రసంగాలను అడ్డుకోవడం ఇసిఐ విధుల్లో అత్యంత ప్రధానమైనది. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని భారత ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ హామీ ఇవ్వడం ముదావహం. అవినీతిని సహించబోమని, నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తామని, హింసకు తావులేదని ఆయన స్పష్టం చేయడం ఆనందదాయకం. ఆయన మాటలు కార్యరూపం దాలిస్తే, ప్రజాస్వామ్య విలువలకు ఎంతోకొంత అర్థం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు... రాజకీయ నాయకులు... వివిధ శాఖల అధికారులు... పారిశ్రామికవేత్తలు... ఇలా ప్రతి ఒక్కరూ ఇసిఐని ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేయడం సహజం. అవినీతికి పాల్పడిన చరిత్ర ఉండనే ఉంది. మతవాదాన్ని పెంచిపోషించడం ద్వారా, ఒక వర్గంపై కసిని పెంచి, ఓట్లను రాబట్టుకోవడం ఆనవాయితీగా మారిన నేపథ్యంలో, మరోసారి విద్వేషపూరిత ప్రసంగాలకు, మత హింసలకు తావులేకుండా ఇసిఐ జాగ్రత్త పడాలి. రాజ్యాంగ విలువలను, స్ఫూర్తిని దెబ్బతీసే ఎవరినీ ఉపేక్షించకూడదు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1951–52లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి నేటి వరకూ ఇసిఐ ఎన్నో సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంది. ఆరంభంలో కొంత తడబడినా, కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించినా, ఆ తర్వాత క్రమంగా స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకుంటూ వస్తున్నది. టిఎన్ శేషన్ వంటి ఎన్నికల ప్రధానాధికారులు ఇసిఐని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ పరంపరను రాజీవ్ కుమార్ కొనసాగిస్తే, రాజ్యాంగ విలువలకు గండిపడకుండా ఉంటుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎలాంటి లోపాలు లేకుండా ఇసిఐ అమలు చేయాలి. వాటిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి మత రాజకీయాలకు పాల్పడి, మతపరమైన హింసను ప్రేరేపించే పార్టీలు లేదా వ్యక్తులను ఎంతమాత్రం ఉపేక్షించకూడదు. రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ఎలాంటి ప్రలోభాలుగానీ, భయాందోళనలుగానీ లేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపించాల్సిన బాధ్యత ఇసిఐపైనే ఉంది. ఏడు దశల్లో, 543 లోక్‌సభ స్థానాలతోపాటు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికలకు అన్ని విధాలా సమాయత్తమైన ఇసిఐ, తన ప్రత్యేకతను కాపాడుకోవాల్సిన తరుణం. తన విశేషాధికారాలను, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు వినియోగించుకోవాల్సిన సమయం. ఇక, అవినీతి రాజకీయాలపై కొరడా ఝుళిపించక తప్పదు. మతసామరస్యాన్ని, ఐక్యతా భావాన్ని, లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిహసించే రాజకీయ పార్టీల బండారం పట్టాల్సిందే. అవినీతి నాయకుల భరతం పట్టాల్సిందే. వ్యక్తుల కంటే వ్యవస్థలు గొప్పవి. వ్యవస్థల కంటే దేశం గొప్పది. దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడినప్పుడు, మూకుమ్మడి పోరాటాలను, ప్రతిఘటనలు తప్పవు. అంతర్యుద్ధ ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. అలాంటి పరిస్థితి తలెత్తకుండా, ఎన్నికల ప్రక్రియను ఇసిఐ సజావుగా జరిపించాలి. ప్రజలను భయపెట్టే చర్యలను అడ్డుకోవాలి. మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలి.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో నిజమైన ప్రజా ప్రభుత్వాలు ఏర్పడేందుకు ఇసిఐ కృషి చేయాలి. తనపై ఉన్న గురుతర బాధ్యతను సమర్థంగా నిర్వహించాలి. భావి తరాలకు సరైన దిశానిర్దేశనం చేయాలి.

ప్రజాపక్షం
17-03-2024, ఆదివారం

# మానవాభివృద్ధిలో మనం ఎక్కడ?

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుయన్‌డిపి) బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోపరేషన్ ఇన్ ఎ పోలరైజ్డ్ వరల్డ్ 2023 – 24 నివేదికను మార్చి 13న విడుదల చేసింది. దీనిని 2021–2022 మానవ అభివృద్ధి నివేదిక ఫలితాలపై రూపొందించారు. ప్రపంచ మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)లో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. సంపన్న దేశాలు రికార్డు స్థాయిలో మానవాభివృద్ధిని సాధించగా పేదలలో సగంమంది కొవిడ్ 19 సంక్షోభానికి ముందు ఉన్న ప్రగతి స్థాయి కంటే దిగువనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. గ్లోబల్ ఓవరాల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ విలువ 2019లో కంటే ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొం ది. కానీ ఇతర ప్రపంచ సంక్షోభాలతో కలిపిన కొవిడ్ 19 మహమ్మారి ప్రభావాల నుండి ప్రపంచం పూర్తిగా కోలుకుందని దీని అర్థం కాదు. ప్రపంచ దేశాలు కొవిడ్ సంక్షోభానికి ముందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ యస్‌డిజి) 2030 సంత్సరం నాటికి సాధించే దిశలో ఉండేవి. కానీ కొవిడ్19 వంటి సంక్షోభాలు పురోగతిని వెనక్కునెట్టాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం 2019 సం. ముందు అంచనాల కంటే తక్కువ అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. సంపన్న దేశాలు పుంజుకునే సంకేతాలను చూపుతుండగా పేదలు కష్టాల్లో ఉన్నారని నివేదిక సూచిస్తుంది.

ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి)లోని అన్ని సభ్య దేశాలు 2019 మానవ అభివృద్ధి సూచిక స్థాయిని అధిగమించాయి. కానీ తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం రెండులో ఒక దేశం మాత్రమే సంక్షోభానికి ముందు ఉన్న హెచ్‌డిఐ స్థాయిలను పునరుద్ధరించగలిగాయి. ఈ పాక్షిక అసంపూర్ణ, అసమాన పునరుద్ధరణ పేదలలో వెనుకుబాటుతనం అసమానతలను పెంచి ప్రపంచ స్థాయిలో రాజకీయ ధ్రువణాన్ని కలిగించింది. దీని మూలాన ప్రమాదకరమైన గ్రిడ్‌లాక్ ఏర్పడింది. ప్రజల అవసరాలను తీర్చే చట్టాలను ఆమోదించడంలో ఇబ్బంది ఉండే పరిస్థితిని గ్రిడ్‌లాక్ అని అంటారు. ఇది సమిష్టి చర్యల ద్వారా అత్యవసరంగా పరిష్కరించబడాలి. ఏది ఏమైనప్పటికీ ఆసియా–పసిఫిక్ ప్రాంతం మానవ అభివృద్ధి పురోగతికి ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉద్భవించింది. ప్రపంచవ్యాప్తంగా అసమానత మళ్లీ పెరుగుతోందని నివేదిక పేర్కొంది. 20 సంవత్సరాల తర్వాత ధనిక, పేద దేశాల మధ్య అంతరం 2020 నుండి విస్తరించడం ప్రారంభం అయింది. ఈ ప్రపంచ అసమానతలు అంతరాలను సృష్టించాయి. దాదాపు 40శాతం ప్రపంచ వస్తు వాణిజ్యం మూడు లేదా అంతకంటే తక్కువ దేశాలలో కేంద్రీకృతమై ఉంది.

2021లో ప్రతి మూడు అతిపెద్ద టెక్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆ సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ దేశాల స్థూల దేశీయోత్పత్తిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా పది మందిలో తొమ్మిది మంది ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్నారు. అయితే ప్రతివాదులు సగానికి పైగా ప్రజాస్వామ్య ప్రక్రియ యొక్క ప్రాథమిక నియమాలను దాటవేయడం ద్వారా దానిని అణగదొక్కే నాయకులకు మద్దతు తెలిపారు. అలాగే సర్వేలో పాల్గొన్న వారిలో సగంమంది తమ జీవితాలపై ఎటువంటి నియంత్రణను కలిగి లేరని లేదా పరిమితమైన నియంత్రణను కలిగి ఉన్నారని నివేదించారు. మూడింట రెండు వంతుల మంది తమ ప్రభుత్వ నిర్ణయాలపై తక్కువ ప్రభావం చూపుతారని విశ్వసించారు.

**మనదేశం పరిస్థితి :** మానవాభివృద్ధిలో భారతదేశం కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన పురోగతిని కనబరిచింది. 2021లో మొత్తం 191 దేశాలలో భారత్ 135వ స్థానంలో ఉండగా 2022లో 193 దేశాలలో 134వ స్థానానికి చేరుకుందని నివేదిక పేర్కొంది. భారతదేశం యొక్క దక్షిణ పొరుగు దేశం శ్రీలంక 78వ స్థానంలో ఉంది, చైనా 75వ స్థానంలో ఉంది, రెండూ హై హ్యూమన్ డెవలప్‌మెంట్ కేటగిరీ కింద వర్గీకరించబడ్డాయి. భారత్ కూడా 125వ స్థానంలో ఉన్న భూటాన్ కంటే, 129వ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే దిగువన ఉంది. 2021లో మానవ అభివృద్ధి సూచిక విలువ తగ్గిన తర్వాత భారతదేశం యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ 2022లో 0.644 గా నమోదయింది. 2

022 లో భారతదేశం అన్ని హెచ్‌డిఐ సూచికలైన ఆయుర్దాయం, విద్య, తలసరి జాతీయ ఆదాయం (జిఎన్‌ఐ)లలో మెరుగుదల కనబరిచింది. ఆయుర్దాయం 2021లో 67.2 సంవత్సరాల నుండి 67.7 సంవత్సరాలకు కొద్దిగా మెరుగుపడింది. పాఠశాల విద్య యొక్క అంచనా సంవత్సరాలు 12.6కి చేరింది. పాఠశాల విద్య యొక్క సగటు సంవత్సరాలు 6.57కి పెరిగింది. తలసరి స్థూల జాతీయ ఆదాయం 6,542 డాలర్ల నుండి 6,951డాలర్లకి పెరిగింది. అంతేకాకుండా లింగ అసమానతలను తగ్గించడంలో మన దేశం పురోగతిని సాధించింది. భారతదేశం యొక్క లింగ అసమానత సూచిక (జిఐఐ) విలువ 0.437గా ఉంది. ఇది ప్రపంచ మరియు దక్షిణాసియా సగటుల కంటే మెరుగ్గా ఉంది. మన దేశ జిఐఐ 2022లో 166 దేశాలలో 108వ స్థానంలో ఉంది. జిఐఐ లింగ అసమానతలను పునరుత్పత్తి ఆరోగ్యం, సాధికారత, కార్మిక మార్కెట్ అనే మూడు కీలక కోణాలను పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తారు. 2021లో 17.1 గా ఉన్న కౌమారదశ జననాల రేటు (15–19 సంవత్సరాల వయస్సు గల 1,000మంది మహిళలకు జననాలు) 2022లో 16.3 గా నమోదై మెరుగుదల కనిపించింది. అయినప్పటికీ శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో భారతదేశం కూడా అతిపెద్ద లింగ అంతరాలను కలిగి ఉంది. మహిళలు (28.3%), పురుషులు (76.1%) మధ్య 47.8 శాతం పాయింట్ల వ్యత్యాసం ఉంది. 1990 నుండి ఇప్పటి వరకు పుట్టినప్పుడు ఆయుర్దాయం, పాఠశాల విద్య యొక్క అంచ నా సంవత్సరాలు, పాఠశాల విద్య యొక్క సగటు సంవత్సరాలు వరుసగా 9.1 సం.లు, 4.6 సం.లు, 3.8 సం.లు మేర పెరిగాయి. భారతదేశ జిఎన్‌ఐ సుమారుగా 287 శాతం పెరిగింది.

# 'ఆయారామ్ గయారామ్'ల జోరు...

ఇంచుమించు నెల క్రిందట ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ టిడిపి సిట్టింగ్ ఎంపి కేశినేని నానికి టిక్కెట్టు ఇవ్వడం లేదంటూ వారి సోదరుడైన చిన్నికి ఖరారు చేయడంతో వెంటనే అలిగి వైఎస్‌ఆర్‌సిపిలోకి వెళ్ళారు. అదేరోజు ఆ పార్టీ తరపున నానికి ఎంపి టిక్కెట్టు ఖరారు చేసారు. నెల్లూరు జిల్లా వైయస్‌ఆర్‌సిపి అధ్యక్షునిగా, రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న వేమిరెడ్డి ప్రభాకర రెడ్డికి పార్టీ అధిష్టాన వర్గంతో అభిప్రా య బేధాలు ఏర్పడటంతో ఆ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసారు. వెంటనే టిడిపి లోకి పిలిచి వారి సతీమణి ప్రశాంతికి ఎంఎల్‌ఎ టిక్కెట్టు ఇచ్చారు.

తెలంగాణలో బిఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపి. రాములు ఈ రోజు పార్టీకి రాజీనామా చేసారు. మరుసటి రోజు ఢిల్లీలో బిజెపిలో చేరారు. ఆ వెంటనే అతని కుమారునికి ఎంపి. టిక్కెట్టు ఇచ్చేసారు. జహీరాబాద్ సిట్టింగ్ ఎంపి పాటిల్ బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసారు. బిజెపిలో చేరి ఎంపి టిక్కెట్టు పొందారు. మాజీ ఎంపి సీతారామ్ నాయక్ ఇంటికి వెళ్ళి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజెపిలోకి రమ్మంటూ ఆహ్వానించారు. అంతకుముందు అతను ఒక పర్యాయం మహబూబాబాద్ నుంచి టిఆర్‌ఎస్. (నేటి బిఆర్‌ఎస్)తరపున ఎంపిగా కొనసాగారు. కేంద్రమంత్రి నేరుగా తన ఇంటికి రావడంతో సంతోషపడి ఆ తరువాత ఢిల్లీకి వెళ్ళి పార్టీలో చేరారు. ఆ తరువాత బిజెపి తరపున టిక్కెట్టు పొంది విజయోత్సాహంతో హైదరాబాద్‌కు వచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానానికి బిజెపి తరపున మాజీ ఎంపి జితేందర్ రెడ్డి టిక్కెట్టు ఆశించి భంగపడ్డారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరు గా జితేందర్ రెడ్డి ఇంటికి మరో ఇద్దరు మంత్రులను తనవెంట తీసుకొని వెళ్ళి పార్టీలోకి ఆహ్వానించారు. రెండురోజుల తరువాత పార్టీ ఇన్‌చార్జ్ దీపా మున్షి ఆధ్వర్యం లో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన గంటకే తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ సలహాదారులుగా నియామక పత్రా న్ని పొందారు. ఇలా అన్ని రాజకీయ పార్టీల నందు ప్రస్తుత సార్వత్రిక పార్లమెంటు ఎన్నికల సమయంలో ఈ పార్టీ నందు టిక్కెట్టు నై అనగానే అవతలి పార్టీ నందు సై అనిపించుకొని గోడ దూకేస్తు న్న వ్యవహారం కొనసాగుతున్నది. సర్వేలు అని ఏవో సాకులు చెబుతూ, బాగా ఖర్చుపెట్టేవాళ్ళ ను వెతికివెతికి పట్టుకొని ఆ యా పార్టీల అధినేత లు టిక్కెట్లు తమతమ పార్టీల తరపున ఎంపిక చేస్తున్నారు. ఎన్నికల కమీషన్ ఎంఎల్‌ఏగా పోటీ చేసే అభ్యర్థికి 40 లక్షలు ఎంపిగా పోటీచేసే అభ్యర్థికి 95 లక్షలు ఖర్చు పెట్టాలని నిబంధన విధించింది. అయితే ఎంఎల్‌ఏగా నామినేషన్ వేసిన రోజే మంది, మార్బలం ఇతరత్రా సమీకరణాలకు, అనేక లాంఛనాలకు ఆ 40 లక్షలు ఖర్చు అవుతున్నది. ఆడిట్ నందు రకరకాల తికమక లెక్కలతో నిర్దేశిత ఖర్చులకు తగ్గట్టుగా ఆడిట్ రిపోర్టు ఎన్నికల కమీషన్‌కు పంపిస్తున్నప్పటికీ ఎంఎల్‌ఎ అభ్యర్థులు తెలుగు రాష్ట్రాల నందు 20 కోట్ల నుంచి 30 కోట్లు, ఎంపి అభ్యర్థు లు 100 కోట్లు ఖర్చు పెడుతున్న విషయం కాదనలేని సత్యం. చీకు చింతా లేకుండా నేరుగా రాజ్యసభకు వెళ్ళే అభ్యర్థులు పార్టీల అధినేతలకు 50కోట్ల నుంచి 100కోట్లు సమర్పించుకొంటున్నారు. నేరుగా ప్రభుత్వంలోకి మంత్రిగా క్యాబినెట్ నందు అవకాశం కల్పిస్తూ ఆ తరువాత ఎంఎల్‌సిగా ఎంపిక చేస్తున్న విధానం కొన్ని పార్టీ ల నందు కొనసాగుతున్నది. ఇటువంటి వారు ఆ పార్టీలకు సంబంధించి ఎన్నికల ముందర అనేక నియోజకవర్గాల ఖర్చులు రెండు మూడు వందల కోట్లు వెచ్చిస్తున్న వైనం గురించి కూడా చర్చ జరుగుతున్నది. ఈ విధంగా మన ప్రజాస్వా మ్యం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అని కాకుండా ధనం కోస ం, ధనంచేత, ధనము కొర కు వర్ధిల్లుతున్న విధంగా ధనస్వామ్యం రాజ్యమేలుతున్నది. ఏ రాజకీయపార్టీ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం అనే విధంగా అన్ని రాజకీయ పార్టీలు నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్న విధానం ఏ ఏటికాయేడు పెరుగుతున్నది. ఐదు పది సం.లు ప్రజా ప్రతినిధులుగా, అమాత్యులుగా కొనసాగి చాలా వరకు సంపాదించుకొని ప్రతి నెల ప్రభుత్వం నుంచి జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు పుష్కలంగా పొంది, పదవిపోయిన వెంటనే అధికార పార్టీలోకి వెళ్ళిపోతున్న సంస్కృతిని, ఇందుకు ప్రోత్సహిస్తున్న పార్టీల అధినేతలను ఏమనాలో అర్థంకాని దుస్థితి నెలకొన్న ది.

తిప్పినేని రామదాసప్పనాయుడు,
8498055695

# దేశ రక్షణకు పునాదులు ఆయుధ ఫ్యాక్టరీలు

దేశ రక్షణకు సుశిక్షితులైన సైనికులు ఎంత అవసరమో, దేశ భద్రత విషయంలో వారు వినియోగించే నాణ్యమైన అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, యుద్ధ పరికరాలు లాంటివి కూడా అతి ముఖ్యమైనవే అని గమనించాలి. ఆయుధ సామాగ్రిని ఉత్పత్తి చేసే గురుతర బాధ్యతలను ప్రతిష్టాత్మక దేశ 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' చేబడుతున్నది.1775లో స్థాపించబడిన 'భారత ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు' కేంద్ర కార్యాలయమైన 'ఆయుధ భవన్' కలకత్తాలో ఉన్నది. ఈ బోర్డు పరిధిలోకి దేశవ్యాప్తంగా విస్తరించబడిన 41ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 9శిక్షణ సంస్థలు, 3 ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు, 5 ప్రాంతీయ భద్రత నియంత్రణ కేంద్రాలు విశిష్ట సేవలు అందిస్తున్నాయి.

**ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఘన చరిత్ర:** 18 మార్చి 1802రోజున కలకత్తా సమీపాన 'కోసిపోర్' వద్ద ప్రారంభమైన భారత రక్షణ పరికరాల తయారీ కేంద్రం ప్రపంచంలోనే 37వ, ఆసియాలో 2వ, దేశంలో అతి పెద్ద పురాతన ఘన చరిత్రగల ప్రభుత్వరంగ పరిశ్రమలుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు నిలుస్తున్నాయి.రక్షణశాఖలోని త్రివిధ దళాలైన ఆర్మీ, నావీ, వాయు సేనలకు అవసరమైన నాణ్యమైన మందుగుండు సామాగ్రి, ఆయుధ పరికరాలను తయారుచేసి సరఫరా చేయడం జరుగుతోంది. దేశ రక్షణ మంత్రిత్వశాఖలోని రక్షణ ఉత్పత్తుల విభాగం పరిధిలో పనిచేసే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ద్వారా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆయుధ విడిభాగాలు, రసాయనాలు, విస్ఫోటన పదార్థాలు, పారాచూట్లు, తోలు/వస్త్ర ఉత్పత్తులు, ఆయుధ పరిశోధనలు, పరీక్షల నిర్వహణ, అభివృద్ధి, మార్కెటింగ్, గ్రెనేడ్లు, మైన్స్, మెసైల్స్, రాకెట్ లాంచ ర్స్, మిలిటరీ వాహనాలు, లాజిస్టిక్స్ లాంటి నాణ్యమైన భూతల, గగన, సముద్రతల వ్యవస్థలకు సంబంధించిన ఉత్పత్తులను తయారు చేస్తున్నది. దేశ త్రివిధ దళాలకే కాకుండా 30కి పైగా దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తు న్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సేవలు వెలకట్టలేనివి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్న ప్రభుత్వ రక్షణశాఖ సంస్థగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు అనాదిగా ఖ్యాతి గాంచింది.

**త్రివిధ దళాలకు నాలుగో అంగం:** అసాధారణ సేవలు అందిస్తున్న 'సాయుధ దళాల వెనుక బలీయశక్తి (ఫోర్స్ బిహైండ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్)'గా పేరు గడించిన ఆయుధ సామాగ్రి ఉత్పత్తి కేంద్రాలైన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు దేశ రక్షణ రంగాలకే వెన్నెముకలుగా నిలుస్తున్నాయని మరువరాదు. 'ఫోర్త్ ఆర్మ్ ఆఫ్ డిఫెన్స్'గా పేరుగాంచిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డు పరిధిలో 80,000లకు పైగా ఉద్యోగులు అవిశ్రాంత సేవలు అందిస్తున్నారు. దేశ రక్షణలో తెర వెనుక నిలిచి విశేష సేవలు అందిస్తున్న ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కృషికి దేశ ప్రజలు గర్వపడుతూ, ఆయుధ నిర్మాతలకు కృతజ్ఞతలను తెలియజేద్దాం.

(18 మార్చి 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డే')

లేఖ

## రైతులకు 'గిట్టుబాటు' అవసరం

ఆహారాన్ని ఉత్పత్తి చేసే వారికి సురక్షితమైన జీవనోపాధి నిర్ధారించడానికి, మరియు అందరికీ సరసమైన ధరలకు ఆహారం తగినంతగా లభ్యమయ్యేలా రైతులకు కనీస గిట్టుబాటు ధర (ఎంఎస్‌పి) అవసరం. దీనికి కార్మికవర్గం, ప్రజల నుండి బేషరతు మద్దతు లభిస్తుంది. 2022 జనవరిలో రైతు సంఘాలు ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు చేస్తున్న ఆందోళనను నిలిపివేసినప్పుడు, ఈ డిమాండ్‌ను నెరవేరుస్తామని కేంద్రప్రభుత్వం వారికి హామీ ఇచ్చింది. అయితే రెండేళ్లుగా ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పార్లమెంట్‌లో వ్యవసాయ మంత్రిత్వ శాఖ సమర్పించిన డేటా ప్రకారం, 15 శాతం కంటే తక్కువమంది వ్యవసాయదారులు కనీస గిట్టుబాటు ధర వలన లాభం పొందుతున్నారు. 85 శాతం కంటే ఎక్కువమంది తమ ఉత్పత్తులను గిట్టుబాటుకంటే తక్కువ ధరలకు విక్రయిస్తారు. చాలా సందర్భాలలో, వారు పొందే ధర ఉత్పత్తిలో వారు చేసిన ఖర్చులకు కూడా సరిపోదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు ఎమ్ఎస్‌పి హామీ ఇవ్వడం కిసాన్‌లకు జీవనోపాధి భద్రతకు దోహదం చేయడమే కాకుండా పంటల విధానాన్ని మెరుగుపరచడానికి కూడా ఉపయోగపడుతుంది.

కనీస మద్దతు ఇవ్వడం అంటే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ఎవరైనా ఏదైనా వ్యవసాయ ఉత్పత్తిని కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని ప్రకటించే చట్టం యొక్క అమలు అని అర్థం. అటువంటి చట్టాన్ని అమలు చేయడం వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వమైనా కనీస మద్దతు హామీ ఇచ్చే విధానాన్ని తిప్పికొట్టడం కష్టతరం చేస్తుంది. వ్యవసాయ దారులు ఇలాంటి చట్టాన్ని డిమాండ్ చేయడానికి కారణం ఇదే. ప్రైవేటు యాజమాన్యంలోని చక్కెర కర్మాగారాలు చెరకు రైతులకు సరఫరా చేసిన 14 రోజులలోపు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన న్యాయమైన, లాభదాయకమైన ధర చెల్లించాలని ఇప్పటి కే ఒక చట్టం ఉంది. అయినప్పటికీ, చక్కెర మిల్లు లను కలిగి ఉన్న పెట్టుబడిదారులు కిసాన్‌లకు చెల్లించడంలో తరచుగా జాప్యం చేస్తున్నారు. ఉన్న ప్రభుత్వ యంత్రాంగం తమను శిక్షించదని తెలిసినా శిక్షార్హత లేకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. కనీస మద్దతు ధర ఇవ్వడం వల్ల రిటైల్ ధరలు పెరగడంతోపాటు శ్రామిక వర్గానికి జీవన వ్యయాలు పెరుగుతాయని ఒక వాదన. రెండవ వాదన ఏమిటంటే, కనీస మద్దతు ప్రకటించిన మొత్తం 23 పంటల పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌ను నిర్వహించడం వలన చాలా ఖర్చు అవుతుంది, మూడవ వాదన ఏమిటంటే, వ్యవసాయ ఉత్పత్తులను ఎమ్ఎస్‌పి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయడానికి ఎవరినీ అనుమతించకపోతే, అది కిసాన్‌ల ప్రయోజనాలను దెబ్బతీస్తుంది. ప్రజలు ఏటా వినియోగించే పరిమాణం కంటే ఎక్కువ. రిటైల్ ధరలపై ప్రభావాన్ని అంచనా వేయడానికి, కిసాన్‌లకు చెల్లించే ధర, రిటైల్ ధర, అంటే పప్పు, నూనె గింజలు, ఇతర వాటిని కొనుగోలు చేయడానికి కార్మికుడు చెల్లించే ధర మధ్య ఉన్న భారీ వ్యత్యాసం గమనించవలసిన ముఖ్యమైన అంశం.

ఆళవందార్ వేణు మాధవ్

## నిలిచిన 'ధరణి' స్పెషల్ డ్రైవ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో 'ధరణి' స్పెషల్ డ్రైవ్ నిలిచిపోయింది. ఈ మేరకు ధరణి దరఖాస్తులు పరిష్కారాన్ని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్లకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ , అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ధరణి స్పెషల్ డ్రైవ్‌ను నిలుపుదల చేయాలని మెమోలో పేర్కొన్నారు.

**దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్ రాజీనామా**

దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావుకు దేవాదాయ శాఖ కమిషనర్‌గా పూర్థి స్థాయి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.



## వైభవంగా శ్రీలక్ష్మీ నృసింహ్మస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/కేశంపేట:** కేశంపేట మండలం భైర్‌ఖాన్‌పల్లిలోని శ్రీలక్ష్మి నృసింహ్మస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణాన్ని ఉత్సవాల నిర్వాహకులు వైభవంగా జరిపించారు. భక్తులు మేలతాళాలతో దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను గ్రామం నుంచి దేవాలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవతామూర్తులకు గ్రామానికి చెందిన భక్తులు పట్టు వస్త్రాలను సమర్పించి మంగళవాయిద్యాల నడుమ పూజారులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్, మాజి ఎంఎల్‌ఏ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జడ్‌పిటిసి తాండ్ర విశాశ్రావణ్‌రెడ్డిలు హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి విశాలశ్రావణ్‌రెడ్డి, మాజి జడ్‌పిటిసి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/ నార్సింగి:** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిని శనివారం శంషాబాద్ లో ఓ ప్రైవేట్ ప్రోగ్రాంకు రావడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగిందని అన్నారు.

### ప్రెస్ ఆకాడమీ చైర్మన్‌ను కలిసిన జైపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/రాజేంద్రనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ ఆకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాస్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కలిశారు.ఈసందర్బంగా శ్రీనివాస్ రెడ్డిని జైపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



**ప్రజాపక్షం/యాచారం :** అంగన్‌వాడి కార్యకర్తలు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం యాచారం, గ్రామామంలో అయన పర్యటించారు. నర్సరీ బెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతగా అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందరు కలిసి కట్లుగా పనిచేస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడానికి తమ వంతుగా సహయపడుతామన్నారు.. నర్సరీలో మొక్కలు ఎండి పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి సెంటర్‌లో చిన్న పిల్లల పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రభుత్వం చిన్న పిల్లలకు, గర్భవతులకు, కిషోర బాలికలకు మంచి ఆహరం సరఫరా చేస్తుం ది వాటిని లబ్ది దారులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి!

**ప్రజాపక్షం/షాబాద్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి కార్యవర్గ సభ్యులు పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని కేశవగూడ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీంభరత్ ప్రభుత్వం తరుపున కేశవగూడ గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. షాబాద్ మండల ప్రజలు భీంభరత్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన ఎంఎల్ఏలు, మంత్రులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒంటెద్దు పోకటతో టిఆర్ఎస్ ఓటమి చెందిందని టిఆర్ఎస్ నాయకులు ఆవేధన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మళి రవీందర్, చెన్నయ్య, సత్యం. నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** మాదాపూర్‌లోని శిల్పారామంలో వారంతపు కార్యక్రమాలలో భాగాంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగాంగా కలకత్తా నుండి విచ్చేసిన భరత నాట్య కళాకారుడు శ్రీ కరుణ కేతన్ భక్త తన శిష్య బృందంచే భరతనాట్య నృత్య ప్రదర్శన ప్రదర్శించి శి ల్పారామం సందర్శకులను ఏంతగానో అలరించారు. తదుపరి శ్రీమతి ని త్య మందరం తన శిష్య బృందంచే మొహిని యాట్టం, భరతనాట్యం ప్రదర్శించి అందరిని అలరించారు. కార్యక్రమంలోని నృత్య ప్రదర్శనలో పు ష్పాంజాలి, భాగ్యదా లక్ష్మి , మొహినియాట్టం వర్ణం, గణేశా కౌతం, మూ షిక వాహన, శబ్దం, కీర్తనం, తోడియా, మంగళం మొదలైన అంశాలను శ్రీమతి నిత్య, శాన్వి, కృష, నామిక వలిక, రిషిక, అలీన, మొదలైన వారు ప్రదర్శించి భరత నట్య ప్రదర్శనలు ప్రదర్శించి అందరిని మెప్పించారు.

## పదేళ్ళ పాటు కాంగ్రెస్‌దే అధికారం



**ప్రజాపక్షం/కొత్తూరు:** వచ్చే పదేళ్ళ పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో పాటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని డిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ఏపి జితేందర్‌రెడ్డి వివరించారు. కాంగ్రెస్‌లో చేరి మొదటి సారిగా శనివారం మహబూబ్‌నగర్ వెళ్తూ కొత్తూరులో నిలిచారు. షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్‌తోపాటు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బైపాస్ రహదారి వద్దకు చేరుకొని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఏపి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌తోపాటు శాసన మండలి ఎన్నికల్లో సైతం జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కా ర్యకర్తలు, నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నా రు. ఐదేళ్ళ పాటు కష్టపడి పని చేస్తే వచ్చే ఐదేళ్ళు మరింత అభివృద్ధి చేయడంతోపాటు అధికారంలో ఉండేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నా రు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించడంతోపాటు ప్రజధనం పూర్తిగా దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఏపి మిథున్‌రెడ్డి, రాంరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు కొమ్ము కృష్ణ, మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, జాండగూడెం సుదర్శన్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభకు ఎన్నికల నిర్వహణ కోసం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో శనివారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలు పూర్తిగా వస్తాయని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోకి వస్తుందన్నారు. ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తామని, అదే రోజు నుంచి నామినేషన్‌ల స్వీకరణ చేపడుతామన్నారు. నామినేషన్‌లకు ఏప్రిల్ 25వ తేదీ తుది గడువు అని, 26న నామినేషన్‌ల స్క్రుట్నీ ఉంటుందన్నారు. నామినేషన్‌ల ఉపసంహరణ ఏప్రిల్ 29 తుది గడువుగా నిర్ణయించారన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 45,70,138 లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 23,30,574 పురుష ఓటర్లు, 22,39,240 మహిళ ఓటర్లు, 324 థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదుకు నామినేషన్‌ల దాఖలు చివరి తేదీ నాటికి అవకాశం కల్పించామన్నారు. ఏప్రిల్ 14వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. పోలింగ్ శాతం పెంచడానికి ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సారి కూడా హోం ఓటింగ్ ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్లకు పైబడిన వాళ్లకు హోం ఓటింగ్ అవకాశం కల్పించారని, ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలకు 85 ఏళ్లకు పైబడిన వారికి హోం ఓటింగ్ అవకాశం కల్పించామన్నారు. పోలింగ్ స్టేషన్‌లు 3986 ఉండగా, 1675 ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 6217 వివిప్యాట్‌లు సిద్ధం చేసామని, రిజర్వ్ సిబ్బంది సైతం ఉంటారన్నారు. ప్రతీ లిక్కర్ ఔట్ లెట్స్ వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

**ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటాం..**

1950 నెంబర్‌కు ఫిర్యాధులు చేయవచ్చు అని, ఓటు సమాచారం తెలుసుకోవచ్చు అన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాధు చేస్తే వంద నిమిషాల్లో అధికారులు స్పందిస్తారని చెప్పారు. రాజకీయ పార్టీలు ర్యాలీలు, రాస్తారోకోలు, సభల అనుమతి సువిధా పోర్టల్‌లో తీసుకోవాలన్నారు. రాత్రి 10 గంటల వరకే ఎన్నికల ప్రచారం, లౌడ్ స్పీకర్‌లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల బదిలీలు ఇప్పటికే అయ్యాయని, క్రిమినల్ కేసుల వివరాలు అభ్యర్థులు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామన్నారు. బొగస్ ఓట్లను తొలగించామని, హైదరాబాద్ జిల్లా పరిధిలో రీ పోలింగ్ చేసే పరిస్తితి లేదన్నారు. రెండు పార్లమెంట్ సెగ్మెంట్‌లలో అభ్యర్థులు ఫైనల్ అయ్యాక మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పాత బస్తీలో పనిచేసేందుకు సిబ్బంది బయం అనేది తన దృష్టికి రాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా కమిషనర్ చెప్పారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో సిసిటివి పర్యవేక్షణ ఉంటుందని, తాను నగదుకు వ్యతిరేకం కాదని, అనదికారిక నగదును అనుమతించామన్నారు. నగదుకు సంబంధించిన రశీదులు ఉంటే అనుమతి ఇస్తామన్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం**
**నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉన్న వెపన్స్‌ను అందరూ డిపాజిట్ చేయాలన్నారు. 3931 గన్ లైసెన్స్ ఉన్నాయని, వాటికి సంబంధించిన 5 వేల వరకు వెపన్స్ ఉన్నాయన్నారు. సిఏపిఎఫ్ 13కంపెనీలు వస్తాయని, ఇప్పటికే 6 కంపెనీలు వచ్చాయన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఇప్పటికే ఫీల్డ్ వర్క్ ప్రారంభించాయన్నారు. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌కు రెండింటి చొప్పున ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ బృందాలు ఉంటాయని, హైదరాబాద్ పరిధిలో ఉన్న రెండు పార్లమెంట్ సెగ్మెంట్‌లకు నోడల్ అధికారిగా సిపి ఉంటారన్నారు. నగర వ్యాప్తంగా 18 చెక్‌పోస్టులలో తనిఖీల ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. రౌడిషిటర్‌ల బైండోవర్ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో 36 కోట్ల నగదు, 2 కోట్ల డ్రగ్స్, బంగారం, ఇతరాత్ర వస్తువులకు సంబంధించి 25 కోట్లు విలువైనవి సీజ్ చేశామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్య అందాలి

### యశోద ఫౌండేషన్ 'మస్తీ' ఆవిష్కరణలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ'ని బంజారాహిల్స్ లోని రాష్ట్ర పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ, కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణా ఓఎస్‌డి ఎల్.రమాదేవి లాంఛనంగా ప్రారంభించారు. ఎంఎ ఎస్‌టిఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్ అండ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్‌ఎల్వో చైర్‌పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్‌పన్ బచావో ఆందోళన్‌కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్ థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా నగర పోలీస్ కమిసనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మస్తీ పిల్లలు నేర్చుకునే ఒక ఆహ్లాదకరమైన కార్యక్రమం అన్నారు. యశోద ఫౌండేషన్ గిరిజన పిల్లలతో సహా 1600 పైగా పిల్లలకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మంచి వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు వారికి అనుకూలంగా లేవన్నారు. వారి పనికి గుర్తింపు దక్కడం లేదన్నారు. ఎల్ రమాదేవి మాట్లాడుతూ మన పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందన్నారు. మనం విద్యను అర్జిస్తే ప్రపంచాన్ని శాసించగలమని ఆమె అన్నారు.ఈ సందర్బంగా యశోద ఫౌండేషన్ ప్రోఆర్చ్ సీఈవో, యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ కావేటి మాట్లాడుతూ మస్తీని ప్రారంభించడం అంటే కేవలం ఒక ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం కాదని, దేశంలోని నిరుపేద పిల్లల విద్యా ఉన్నతికి సోపానం అన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 3303 కేసుల పరిష్కారం



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** జాతీయ లోక్ ఆదాలత్‌లో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో 3303కేసులను పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి సి.ఎం రాజ్యలక్ష్మీ తెలిపారు. శనివారం షాద్‌నగర్ కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయలోక్ ఆదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి సి.ఎం రాజ్యలక్ష్మీ తోపాటు స్పెషల్ ఆఫీసర్ రవీంద్రసింగ్, జూనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, అడిషనల్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్స వేణుగోపాల్‌రావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఆర్.బాలనంద్, డిజిఎం సికింద్రాబాద్, మధు బాబు, వికాస్ సాహూ, జి.నరేందర్, కృష్ణారెడ్డి శ్రీరాం, సుశీల్‌కుమార్, అమృత, శుభానిలు ఉన్నారు. ఈ సందర్బంగా జూనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ ఆదాలత్ ద్వారా కేసులను ఇరు వర్గాల వారు కలిసి పరిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సి.ఎం రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ రాజీ వల్ల ఇరు వర్గాల కక్షదారులు గెలిచినట్లేనని, సివిల్ తగాదాల్లో పోలీసులు తల దుర్చారని అందువల్ల సివిల్ కేసుల్లో రాజీలో న్యాయవాదుల పాత్ర ఎంతో అవసరం ఉంటుందని తెలిపారు. ప్రాణ నష్టం జరిగిన కేసుల్లో ఎన్ని డబ్బులు ఇచ్చిన రాజీపడం లాభం లేదని, కాబట్టి అలాంటి వాటిలో ఎవరు పాల్గొనవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ ఆదాలత్ నాయ్యవాదులు సబియా సుల్తానా, శ్వేతా, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గంతల నాగరాజు, లింగం గౌడ్, నర్సింలుతోపాటు కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు సరైన విద్య అందేలా చూడాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశంక



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** విద్యా, ఆర్థిక స్వలంబన రెండు కూడా స్వతంత్రనికి రెండు పాదాలు అని, స్త్రీలకు విద్య అందించినట్లయితే ఆర్థిక స్వలంబన అదే వస్తుందని, కావున స్త్రీలకు,ఆడపిల్లలకు సరైన విద్య అందేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశంక అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోజిల్లాలోని అన్ని డిపార్ట్‌మెంలోనే నుండి అత్యున్నత ప్రతిభను కనబర్చిన మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశ వర్కర్ల తోపాటు పరిశు ధ్ధార్మికులను విద్య,క్రీడారంగంలో ప్రతిభ పాఠ వాళ్లను కనబరిచిన బాలికలను గుర్తించి మొత్తం 105 మందికి ఈ సందర్భంగా మెమొంటోస్, ప్రశంస పత్రం, నగదు (రూ. 2000) బహుమతితో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీలు పిల్లలతో పాటు గా (3) ట్రాంజెండర్లు, విద్యా రంగంలో రాణించి ఎంఎన్‌సి కంపెనీలలో పనిచేస్తున్నట్లు వంటి ఆర్తి, శ్రియ, గాయత్రి, తదితరులను సత్కరించడం జరిగింది. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా సంక్షేమ అధికారి సి.హెచ్ విమలాదేవి,జిల్లా సంక్షేమ అధికారి పద్మజ రమణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ స్త్రీలు 100 రూపాయలు సంపాదన కలిగిన ఇంటి నుండి అత్యున్నత సంపాదన కలిగిన ఇంటి వరకు నడపగలరని, వారికి కొత్తగా ధైర్యం నేర్చుకోవలసి అవసరం లేదని చెప్పారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలబడాలని,తన సొంత సంపాదన, సొంత ఆలోచనలతో,తన సంపాదన మీద స్వాతంత్రత కలిగి ఉండాలని,తన పని తాను చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు,పిల్లల సంరక్షణ సంఘం సభ్యులు,సఖి కేంద్రం జిల్లా మహిళా సాధికారత కేంద్రం,జిల్లా పిల్లల సంరక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

**పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు**

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని రంగారెడ్డి జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు కె.శశాంక నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు సాయంత్రం మూడు గంటలకు భారత ఎన్నికల సంఘం సా ర్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యం లో జిల్లా కలెక్టర్ శశాంక వివిధ విభాగాల నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లకు అవార్డులు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఉత్తమ అంగన్‌వాడి టీచర్లకు ఉమెన్స్‌డేను పురస్కరించుకొని ఆవార్డులను అందజేశారు. శనివారం జిల్లా స్థాయి ఆవార్డుల ప్రధానోత్సవంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల అంగన్‌వాడి టీచర్లను ఎంపిక చేశారు. అన్నారం గ్రామ సెక్టర్ అంగన్‌వాడి సూపర్‌వైజర్ సంధ్యారాణి, సాయిబాబా కాలనీ అంగన్‌వాడి టీచర్ పుంటికుర లక్ష్మీ ప్రసన్న, సహాయకురాలు లక్ష్మ మ్మలకు జిల్లా స్థాయిలో ఎంపిక చేసి ఆవార్డులను రంగారె డ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా ప్ర ధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, సిపిడిఓ అధికారిని శ్రీ నాగలక్ష్మీ లు పాల్గొన్నారు.

## కవిత అరెస్టు అక్రమం



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్:** కవిత అరెస్టు అక్రమం అని ఎంఎల్ సి దయానంద గుప్తా అన్నారు.శనివారం ఎల్.బి.నగర్ చౌరస్తాలో నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ సి దయానంద గుప్తా మాట్లాడుతూ కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉండగా,ఇడి అధికారులు కుట్రపూరితంగా అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. రాజకీయంగా కెసిఆర్‌ని ఎదుర్కొనే ధైర్యం లేక మహిళా నేత కవితను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అక్రమ అరెస్టులతో బిజెపి బెదిరింపు చర్యలను ప్రజలు గమనిస్తునే ఉన్నారని,రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎంఎల్ సి దయానంద గుప్తా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గజ్జల మధుసూదన్ రెడ్డి,ఉద్యమకారులు,బి ఆర్ ఎస్ వివిధ విభాగాల కమిటీ చైర్మన్లు,సీనియర్ నాయకులు,వివిధ డివిజన్ల, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు సరికాదు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని అక్రమంగా అరెస్టులు చేసి బేదిరింపులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని షాద్‌నగర్ మాజీ ఎంఎల్‌ఏ వై.అంజయ్య యాదవ్ ప్రశ్నించారు. శనివారం బిఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు షాద్‌నగర్ ముఖ్యకూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ముఖ్యకూడలి వద్దకు చేరుకొని బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇడి, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల తోపాటు పోలీసులకు అడ్డుపెట్టుకొని అక్రమంగా అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంఎల్‌సి కవితను అక్రమంగా అరెస్టు చేసి డిల్లీకి తీసుకువెళ్ళడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేన ని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెర్ కొందూటి నరేందర్, వైస్ చైర్మెన్ నటరాజ్, కేశంపేట ఎంపిపి వై.రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్‌వి.నారాయణరెడ్డి,తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా కృషి : కస్తూరి నరేందర్



**ప్రజాపక్షం/రాజేంద్రనగర్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని రా జేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం జిహెచ్‌ఎంసి రాజేంద్ర నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల గ్రామ శాఖా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా హాజరైన కస్తూరి నరేందర్,కోరని బాల్ రాజ్ నూతన కమిటి సభ్యులకు ని యామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనం గా ఎన్నికైన కమిటీ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి గెలుపుకోసం పాటు పడాలని సభ్యుల చేత ప్రమాణం చేయించారు.

**బుద్వేల్ గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీ ఇదే :** బుద్వేల్ గ్రామా నూతన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కోరని శ్యామ్,ఉపాధ్యక్షులుగా ఏ.నవీన్ కుమార్, డి.కిరణ్ కుమార్ యాదవ్,ఈగ రమేష్,ప్రధాన కార్యదర్శిగా కె.వినోద్ చారీ,సహాయ కార్యదర్శిగా కె.దన్ రాజ్,యం.అంజేనేయులు,కోశాధికారిగా కోరని.నరేందర్ ఎన్నికైయ్యారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జి.చందు, కార్యదర్శిగా ఎండి సమీర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కె.నాగరాజు,పెండ్యాల శ్రీధర్, సిహెచ్.అమర్‌నాథ్,యం.నరిసింహా(డైరీ ఫాం),ఎన్.సురేష్,కె.రాజ్ కుమార్, సంపత్‌కుమార్,బక్తవరి కుమార్,పి.రాజు,ఏ.రాజేంద్ర కుమార్,కె.పాండు,మంద హరి కుమార్,ప్రకాష్,పి.బాల్‌రెడ్డి,జె.యాదగిరిలు ఏకగ్రీవంగా ఎన్నికకైయ్యారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ సూచించారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన 53 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి హస్తం గుర్తు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, శాసన మండలి అభ్యర్థి జీవన్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీలో చేరినంత మాత్రన సరిపోదని, కాంగ్రెస్ విజయం కోసం కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం వంద రోజులు మాత్రమే అవుతుందని, ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశామని, త్వరలోనే మిగిలిన రెండు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒకే సారి కా కుండా దశల వారిగా సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ చేసిన అవినీతి, అక్రమాలను సరి చేసేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఎందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, బాబర్‌ఖాన్, రఘు, లింగారెడ్డిగూడ అశోక్‌లు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే భారీ బాల్‌పెన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిజామాబాద్‌కు చెందిన ఆచార్య మాకునూరి శ్రీనివాస్ తన అద్భుతమైన నైపుణ్యం, సృజనాత్మకతతో చరిత్రలో తనదంటూ ఒక చెరగని ముద్రను వేసుకున్నారు. ప్రపంచంలోనే అ త్యంత పెద్దదైన బాల్ పెన్ తయారు చేసి రికార్డులు నెలకొల్పారు. 5.5 మీటర్ల ఎత్తుతో, 37.2 కిలోల బరువుండే ఈ పెన్ కేవలం ఇంజినీరింగ్ ప్రజ్ఞ మాత్రమే కాదు, భారతీయ పురాణాల చిత్రాలు సొంపుగా చెక్కబడిన అత్యద్భుతమైన కాన్వాస్ కూడా. ఈ అసాధారణ కలం ఏలా త యారైందో తెలుసుకునేందుకు ఈనెల 18న సోమవారం ప్రసారం కా బోతున్న 'ఓఎంజి యే మేరా ఇండియా' హిస్టరీ టివి 18లో కార్యక్రమంలో ప్రసారం కానుంది. ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తూ తన 10వ సీజన్‌కు చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్‌టైనమెంట్ షో ప్రతి సోమవారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది. శ్రీనివాస్ తయారు చేసిన పెన్, సాంప్రదాయ కళని, అధునాతన ఆవిష్కరణాలతో మేళవించాలనే ఆయన పట్టుదలకు చిహ్నం. అద్భుతమైన కథనాలు, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న భారతీయ పురాణాల చిత్రాలను ఈ పెన్నుపై చెక్కారు. ఆచార్య మాకునూరి శ్రీనివాస్ సాధించిన విజయం ప్రపంచం మొత్తం గుర్తించింది, ప్రశంసించింది. రోజువారీ వస్తువులలో కూడా ఎన్నో ఆవిష్కరణలు చేయవచ్చని చెప్పడానికి ఈ గుర్తింపు ఒక ఉదాహరణ.

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
హైదరాబాద్ | ఆదివారం | 17 మార్చి, 2024 | 6

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం



**ప్రజాపక్షం/చర్లపల్లి:** లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం అందించేందుకు కృషి చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మధుసూదన్‌రావు అన్నారు.శనివారం న్యూఢిల్లీ,తెలంగాణ జాతీయ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఇందులో క్రిమినల్,మోటర్ ప్రమాద, గృహ హింస,చెక్ బౌన్స్,ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరింపబడ్డాయి.జిల్లా వ్యాప్తంగా 21 బెంచులలో 1922 క్రిమినల్ కేసులు పరిష్కరించారు.ఇందులో 22 సివిల్,54 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించి 71 లక్షల 97 వేల పరిహారం కింద చెల్లించబడినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ రఘునాథరెడ్డి,జిల్లా న్యాయసేవాధికార సంస్థ డి కిరణ్, డిసిపి పద్మజరెడ్డి పాల్గొన్నారు.

## రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి:** మల్కాజ్‌గిరి డివిజన్‌లోని శివపురి కాలనీ, ఆర్‌కె నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ అధికారులను కోరారు. ఆర్‌కె నగర్‌లో ఇండోర్ స్టేడియం వద్ద వర్షపు నీరు ఆగుతున్నందున రోడ్డు మరమ్మతు, శివపురి కాలనీలో పంచమి హోటల్ పక్కన నాలాపైన కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు లక్ష్మి, కృష్ణ, ఉపేందర్, శ్యామ్, రవి, సుబ్బారావు, చైతన్య పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ పరీక్షకు ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖ 202425 ఏడాదికి గాను జరిగే సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కె.వీణ తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమాల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33%, వికలాంగులకు 5% సీట్లు కేటాయిస్తారన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీలు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 12 వరకు www. tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, వారికి ప్రవేశాల కోసం ఏప్రిల్ 25న రాష్ట్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తామని, ఈ పరీక్షల్లో సాధించిన మార్కుల ప్రకారం మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారన్నారు.

## టెట్,డిఎస్‌సిపై ఉచిత అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి** :వికారాబాద్ పట్టణంలోని ఏకేఆర్ స్టడీ సర్కిల్ లో ఈనెల 18 ,19,20 తేదిలలో ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాట్లు ఏకేఆర్ డైరెక్టర్ బివి రమణ తెలిపారు. మే 20నుండి టెట్ పరీక్షలు జులై17 నుండి డీఎస్సీ పరీక్షలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని తెలుగు రాష్టలలోని అగ్రశేణి అధ్యాపక బృందంతో వికారాబాద్ ప్రాంతంలోని నిరుద్యోగ బిఎడ్ ,డిఎడ్ అభ్యర్థుల కోసం శిక్షణ ఇస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఈ వినింగ్ బ్యాచ్ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9441022571 సంప్రదించాలని అన్నారు.

## అన్ని వార్డుల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/నాగారం:** మున్సిపాలిటీలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బౌద్ధ నగర్‌లో 5 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో పార్కు ప్రహరీ గోడ,18వ వార్డు ఓల్డ్ విలేజ్‌లో 3 లక్షలతో సిసి రోడ్డు పనులు,19వ వార్డు అరవింద్ నగర్ కాలనీలో 13.30 లక్షలతో సిసి రోడ్లు,ఓల్డ్ విలేజ్‌లో 3 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఆయన కౌన్సిలర్లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్యశ్రీనివాస్,సుర్వీ శ్రీనివాస్ గౌడ్,పంగ హరిబాబు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడతాం



**ప్రజాపక్షం/శామీర్‌పేట** : గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడతామని శామీర్‌పేట జడ్‌పిటిసి అనితలాలి అన్నారు. శనివారం శామీర్‌పేట మడలం అలియాబాద్‌లో ఎంపిటిసి నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి అనితలాలి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను దశల వారిగా పరిష్కరించుటకు కృషి చేస్తానని చెప్పారు. గౌరారం లక్ష్మయ్య ఇంటి నుంచి ఎక్కాలదేవి ననాగేష్ ఇంటివరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజితో పాటు సిసి రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్, మాజి వార్డు సభ్యుడు కనకాల లింగం, ముద్దం సంజీవరెడ్డి, కుమార్, రమేష్, నాగరాజు, నరేష్‌గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మానవ మేధస్సులో నిక్షిప్తమైన జ్ఞానమే విద్య

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మానవ మేధస్సులో నిక్షిప్తమైన జ్ఞానమే విద్య అని అనంత్ టెక్నాలజీస్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ పావులూరి సుబ్బారావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి వివిఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా పావులూరి సుబ్బారావు, డీఆర్‌డీఏ సంస్థ విశిష్ట శాస్త్రవేత్త మరియు సంచాలకులు డాక్టర్ జివి శ్రీనివాస మూర్తిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత విద్యాసంవత్సరంలో అత్యున్నత ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రయాన్ 3 వంటి విజయాల ద్వారా భారతీయులు ఏదైనా సాధించగలరని లోకానికి చెప్పగాలిగారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాధ్యాపకులు డాక్టర్ సిడి నాయుడు, సంచాలకులు బి.చెన్నకేశవ రావు, తల్లిదండ్రులు, డీన్‌లు పాల్గొన్నారు.

## శివరాంనాయక్‌కు ఎంఎల్‌ఎ భరోసా

**ప్రజాపక్షం/తాండూరు** : పెద్దేముల్ మండల పరిధి పాషాపూర్ మాజీ సర్పంచ్ శివరాం నాయక్‌ను తాండూరు ఎంఎల్‌ఏ మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్ శివరాం నాయక్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూరు ఎంఎల్‌ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి శనివారం ఆసుపత్రికి చేరుకుని మాజీ సర్పంచ్ శివరాం నాయక్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మనోహర్‌రెడ్డి ఆయన ఆరోగ్య విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.శివరాం నాయక్‌ను పరామర్శించిన వారిలో ఎంఎల్‌ఏ మనోహర్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌పై కుట్రలు సహించం

**ప్రజాపక్షం / కొడంగల్** : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌ని నామరూపాలు లేకుండా చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని కొడంగల్ మాజీ ఎంఎల్‌ఏ పట్నం నరేందర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇద్దరు కలిసి కేసిఆర్‌పై కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ భీములు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ కీలకం

**ప్రజాపక్షం/శామీర్‌పేట** : విద్యార్థి దశ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమని పల్లవి స్కూల్స్ సిఇఒ మల్ల యశస్విపటేల్ అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి మల్క కొమురయ్య స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు చేపట్టానని పేర్కొన్నారు. పల్లవి, డిల్లీ పబ్లిక్ స్కూల్స్ సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి బిజెపి మండలాధ్యక్షుడు నందాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు తప్పెట్ల నరేందర్‌గౌడ్, మల్లెపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల షెడ్యూల్ విడుదలపై అప్రమత్తం

### జిల్లా కలెక్టర్ గౌతమ్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో అమలయ్యే ఎన్నికల కోడ్ మేరకు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ శనివారం నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం ఆయన జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వరరెడ్డిలతో కల్సి కలెక్టరేట్‌లో వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేసారు. మన రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రెల్ 18 వస్తుందని, 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26 వరకు ఉపసంహరణ గడువు, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేట్ స్థలాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్రకటనలు, కటౌట్స్‌లను తొలగించాలని ఆయన ఆదేశించారు. 1950 ద్వారా కానీ సివిజిల్ యాప్ ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు.

**ప్రజావాణి రద్దు** : పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన కారణంగా జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు తీసుకొనేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామన్నారు.

**పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి :కలెక్టర్ నారాయణరెడ్డి**

**ప్రజాపక్షం/ వికారాబాద్ ప్రతినిధి** : పార్లమెంటు ఎన్నికలషెడ్యూల్ విడుదల అయిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా ,సజవుగా జరిగేలా సమావేశాలు ర్యాలీలు నిర్వహించే క్రమంలో అనుమతులు పొందాలన్నారు. సివిజల్ ద్వారా ప్రజలు ఫిర్యాదులు స్వీకరించి తదనుగుణంగా సమస్య పరిష్కార దిశాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా సరిహద్దులో 7 అంతర్ రాష్ట చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 208 లైసెన్స ఆర్మీడిపాజిట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, లింగ్యానాయక్, ఆర్డిఒలు శ్రీనివాస్‌రావు ,వాసు చంద్ర పాల్గొన్నారు.



## బోర్‌వెల్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి** : నేరేడ్‌మెట్‌లోని మల్కాజ్‌గిరి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జలశక్తి మంత్రిత్వశాఖ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ వెల్ పనులను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ బండి రాజు, అధ్యాపకులు శ్రీనివాస్‌లు, బ్రిజేష్, రమేష్, చంద్రయ్య, గుణాకర్, మల్లికా, బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, రాము యాదవ్, జికె హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం పంపిణీ చేశారు.

## పరుగుల రారాజు నాగభూషణం

### 70ఏళ్లు దాటిన ... 10కె నుండి 50కె మారథాన్ 50 పోటీల్లో పరుగులు

### కార్మిక సంఘ నేతగా బోస్‌తో సేవలు చేసిన కేబుల్స్ విశ్రాంత ఉద్యోగి




**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** ఏడు పదులు దాటిన విశ్రాంత ఉద్యోగి మల్లాపూర్ నివాసి నాగభూషణం రన్నింగ్ మారథాన్ జరుగుతోందంటే ఉత్సాహాన్ని కొని తెచ్చుకొంటూ పాల్గొంటానంటూఉరుకులు, పరుగులతో ముందుంటాడు. వాకింగ్ చేసుకొంటూ అనేక మంది మారథాన్‌లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారన్న విషయం తెలుసుకోవటంతో తానెందుకు పాల్గొని పతకాలు సాధించకూడదన్న ఆలోచన ఆయన మదిలో తట్టటంతో గత నాలున్నరేళ్లుగా రన్నింగ్ చేయాలని నిశ్చయించుకొన్నాడు. దీంతో మారథాన్ జరుగుతున్న ఈవెంట్ నిర్వాహకుల వద్దకు వెళ్ళి తానూ 'రెడీ' గా ఉన్నానంటూ చెప్పాడు. ఈ వయస్సులో మారథాన్ రన్నింగ్‌లో పాల్గొనటం మీకు సాధ్యమేనా అన్న ప్రశ్నకు జవాబుగా ఆయన 2019 డిసెంబరులో మొదటి సారిగా 10కె (కిలో మీటర్ల) మారథాన్‌లో పాల్గొని తన సత్తా చూపించాడు. మొదటి పరుగు మారథాన్‌తో మరింత ఉత్సాహం తెచ్చుకొన్న ఆయన ఇక ఆగకుండా మరుసటి మాసం వరకు 10కె పరుగు మారథాన్‌లో మూడు సార్లు వరుసగా పాల్గొన్నాడు. కోవిడ్19 తోనూ భయపడకుండా ఆయన భయపడకుండా తాను ప్రతి రోజూ పది కిలో మీటర్లు రన్నింగ్ కాకుండా వార్మ్‌అప్ చేసేవాడినని ఆయన తెలిపాడు. ఆ తర్వాత వెనుతిరగని నాగభూషణం 10కె నుండి 21.1కె, 42కె 10 కెల వరకు వెళ్లటమే కాక చివరికి 50కె మారథాన్‌లోనూ పాల్గొన్నాడు. తాను గత నాలుగున్నరేళ్ల కాలంలో 10కె మారథాన్‌లో 20, 21.1కె మారథాన్‌లో 25, 42కె మారథాన్‌లో పాల్గొన్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు తాను పాల్గొన్న మారథాన్ ఈవెంట్లలో పది మొదటి పతకాలు, ఐదు రెండవ పతకాలు, 5 మూడవ పతకాలు సాధించానన్నారు. ఇవే కాకుండా మాస్టర్ అథ్లెటిక్స్ మారథాన్‌లో ఆరు బంగారు, మూడు కాంస్య పతకాలు వచ్చాయన్నారు. గత ఏడాది జరిగిన టాటా ముంబయి మారథాన్‌లో మూడవ పతకాన్ని పొందానన్నారు. ఏడు పదులు దాటినా పరుగుల మారథాన్‌లో పాల్గొనటం వల్ల తనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు, మోకాళ్ల నొప్పులు అనేవి లేక పోవటమే కాక మరింత ఉత్సాహంగా తిరుగగలుగుతున్నానినాగభూషణం చెప్పారు. తాను స్వతహాగా నాన్ వెజిటేరియన్ అని, ప్రతి రోజూ ఒక గుడ్డు, ఒక అరటి పండు క్రమం తప్పకుండా తింటానన్నారు. తాను ఓపిక ఉన్నంత వరకు మారథాన్ పరుగుల ఈవెంట్లలో పాల్గొంటూనే ఉంటానని ఆయన తెలిపారు. హిందుస్తాన్ కేబుల్స్‌లో పని చేసి 2001లో విఆర్‌ఎస్ తీసుకొన్న ఆయన కొంత కాలం వ్యాపారం చేసిన ఆయన వ్యాపారాన్ని సైతం మానేసి వాకింగ్ నుండి పరుగుల మారథాన్ కొనసాగిస్తున్నాడు. తాను ఉద్యోగం చేసిన సమయంలో ట్రేడ్ యూనియన్ కంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా పని చేసి సిపిఐకి చెందిన బోస్, సాంబశివరావుల సహకారంతో 300 మంది కంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయించటం తనకు సంతృప్తి ఇచ్చిందన్నారు. అమెరికాలో ఉన్న తన కుమారుడు మారథాన్‌లలో పాల్గొనటమే తనకు స్ఫూర్తి అని, తాను అమెరికా వెళ్ళిన సందర్భంలోనూ సాన్‌ఫ్రాన్సిస్కో, ఓక్‌లాండ్‌లలో సైతం మారథాన్‌లో పాల్గొన్నాని, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోనూ పాల్గొన్నానని ఆయన తెలిపారు.

## న్యాయం జరిగేవరకు పోరాటం

### పార్కు స్థలంలో ఆటవస్తువులు నిర్మాణ సంస్థ ప్రతినిధులు తొలగించడంతో ఆందోళనకు దిగిన బాధితులు

**ప్రజాపక్షం/దుండిగల్ :** పార్కు స్థలంలో రాత్రికి రాత్రి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సూచిక బోర్డును తొలగించి, పిల్లల ఆటవస్తువులు తొలగించిన నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్థానికులను భయబ్రాంతులకు గురిచేయడంతో మల్లంపేట లోని గుర్రం విజయలక్ష్మి గేటెడ్ విల్లాల బాధితులు పార్కు స్థలంలో ఆందోళనకు దిగారు, విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. 2021 ఆకర్షణీయమైన బ్రోచర్ ను చూపించి అన్ని వసతులు వుంటాయంటూ ప్రచారం కల్పించడంతో నిర్మాణ సంస్థ యజమాని విజయ లక్ష్మి ని నమ్మి కోట్లు వెచ్చించి విల్లాల కొన్నామన్నారు. 3 సంవత్సరాలు గడిచిన నిర్మాణాలు పూర్తి చేయలేదని వాపోయారు. శ్రీ లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ మధ్యలో చేతులు ఎత్తేయడంతో సొంతడబ్బులు ఖర్చుపెట్టి సదుపాయాలు కల్పించుకొగా దాడులకు దిగుతున్నారన్నారు. న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామన్నారు. 3 సంవత్సరాల గడుస్తున్నా కనీస సౌకర్యాలైన డ్రైనేజి, విద్యుత్, నీట వసతిని కల్పించలేదన్నారు. అడిగితే దాడులకు దిగుతున్నారని,సొంతంగా పార్కును ఏర్పాటుచేసుకుంటే నిర్మాణ సంస్థ ప్రతినిధులు కూల్చివేశారన్నారు. కాలనీలో విద్యుత్ ట్రాన్ ఫార్మ్ లేక విద్యుత్ సమస్యతో సతమతం అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కనీస వసతులు కలిచాల్సిన నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఖాళీగా ఉన్న స్థలాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని సంబంధిత అధికారులు సదరు బిల్డర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు.



## 'పది' పరీక్షలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి** : ఈ నెల 18నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9.30 నుండి 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9.35 వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడతారని ,విద్యార్థులందరూ వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందిగా కోరడమైనది . అదేవిధంగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలను ఒక గంట ముందుగా నే చేరుకోవాలని అన్నారు. విద్యార్థులందరు కూడా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకోని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు తీసుకురాకుడదని తెలిపారు.ఏమైన సందేహాలు ఉంటే విద్యాశాఖ కార్యాలయంలోని 08416235245 పోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు. పరీక్షలకు బాలురు 6913, బాలికలు 6499 మొత్తం 13412 మంది విద్యార్థులు హాజరు కవడం జరుగతుందన్నారు.

## ఒకే పార్కు, ఒకే రోజు...ఒకరు పరిశీలన...మరొకరు ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇసీ నగర్ కాలనీలో కోటి 45 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన థీమ్ పార్కు(జెన్ పార్కు)ను ఒకే రోజున ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఒకరు పరిశీలన,మరొకరు ప్రారంభోత్సవం చేశారు.శనివారం ఉదయం ఉప్పల్ ఎంఎల్‌ఏ బండారి లక్ష్మారెడ్డి,బిఆర్‌ఎస్ నాయకులు,స్థానిక కాలనీవాసులతో కలసి పార్కును పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అదే పార్కును స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి శనివారం మధ్యాహ్నం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గేటుకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి కాలనీవాసుల ఆరోగ్యం దృష్టా పార్కును సద్వినియోగం చేసుకోవాలని తెలపారు.

**అట్టహాసంగా ప్రారంభోత్సవమెందుకు: స్థానికులు**



ఇసీ నగర్‌లో నిర్మించిన పార్కును ఎంఎల్‌ఏ పరిశీలించి వెళ్లగానే స్థానిక కార్పొరేటర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కోటి 45 రూపాయలతో నిర్మించిన పార్కు ప్రారంభోత్సవానికి కాలనీవాసులకు,నాయకులకు ముందుగా సమాచారం అందించాలని,శిలాఫలకం ఏర్పాటు చేసి ప్రొటోకాల్ పాటించి ప్రారంభోత్సవం చేయాలని స్థానికులు అనుకుంటున్నారు.ఇందుకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కవిత అరెస్టు నిరసిస్తూ బిఆర్‌ఎస్ శ్రేణుల ఆందోళనలు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం అరెస్టు చేయడంపై పార్టీ అధిష్టానవర్గం పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శనివారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు.కీలక ప్రాంతాలు, చౌరాస్తాలలో పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలు, పార్టీ ప్రతినిధులు నిరసనలు వ్యక్తం చేస్తూ కవిత అరెస్టు అక్రమమని, ప్రధాని మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోడీ, కేంద్ర ప్రభుత్వం, ఇడి దిష్టి బొమ్మలను దహనం చేశారు. కవితపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తేసే వరకు తాము ఆందోళనలు చేపడుతూనే ఉంటామన్నారు. మల్కాజిగిరి క్రాస్ రోడ్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిల నేతృత్వంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ నేతలు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి, రాగిడిలు మాట్లాడుతూ ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను దాడులు, అరెస్టులతో వేధిస్తోందని విమర్శించారు. రాధిక చౌరాస్తాలో ఎస్‌రావు నగర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, స్థానిక



కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, పార్టీ నేతలు కుమార్‌స్వామి, బేతాళ బాలరాజు, లక్ష్మీ నారాయణ, మనెమ్మ, కైప శిరీష రెడ్డి, రహీం, సత్యనారాయణ, ఆనంద్, మొగులయ్య, గుమ్మడి రాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ జవహర్‌నగర్:** బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, మహేశ్, జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌చారి, సింగన్న బాల్‌రాజ్, సిద్ధులుయాదవ్, రమేష్‌చారి, నర్సింహాయాదవ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను శుక్రవారం అక్రమ అరెస్టుకు నిరసనగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం చౌరస్తాలో బిఆర్‌ఎస్ పార్టీ

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** శాసన మండలి సభ్యులు కల్వకుంట్ల కవితని ఈడి అధికారులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు షాపూర్‌నగర్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. శవయాత్ర నిర్వహించి దహనం చేశారు.

**ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి:** మల్కాజ్‌గిరి చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం నాడు మల్కాజ్‌గిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి లోక్‌సభ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, మీనా ఉపేందర్‌రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ పాల్గొన్నారు.



## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు శనివారం రోజు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి, ఈనెల 18న జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి బిజెపి నాయకులు రమేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో 39 లక్షల సాధారణ నిధులతో భూగర్భ మురికి కాలువ నిర్మాణపు పనులు,సిసి రోడ్డు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ శంకుస్థాపన చేశారు.దశలవారీగా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య,స్థానిక వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి పాపసీరెడ్డి,కాలనీవాసులు,నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** రాష్ట్రహైకోర్టు ఆదేశాలమేరకు జిల్లా న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించామని శనివారం జిల్లాలోని అన్నికోర్టు ప్రాంగణాలలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌ద్వారా 15100 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు తెలిపారు. కేసులను రాజీచేసుకోవడంవలన కక్షిదారులకు ఆర్థికవనరులు, సమయభావం, కోర్టుచుటూ తిరగడంలాంటి కార్యక్రమాలన్ని తగ్గుతాయని ఇరుపక్షాలు రాజీ చేసుకోవడం వలన దీర్ఘకాలికంగా ఉన్న మనస్పర్థలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సబిత, మౌనిక, మమతారెడ్డి, శ్రీనిధి, న్యాయవాదులు, కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.



## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** గీత కార్మికుల ఉపాధికోసం రాష్ట్రప్రభుత్వం ప్రతి గ్రామంలో ఈతవనాలను పెంచడానికి ప్రభుత్వం 5 ఎకరాల భూమిని ఏర్పాటుచేయాలని జైగౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ అన్నారు. పెద్దకొత్తపల్లి జైగౌడ ఉద్యమం కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతకార్మికుల సంక్షేమంకోసం గీత కార్మికుల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, ప్రమాదవశాత్తూ చనిపోయిన ప్రతి గీత కార్మికుడికి 20లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌గౌడ్, సూర్యభాస్కర్ గౌడ్, జైగౌడ ఉద్యమ నాయకులు యోగేందర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, చక్రధర్ గౌడ్ పాల్గొన్నారు.



## పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### డిఇఓ గోవిందరాజులు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని డిఇఓ గోవిందరాజులు తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. పదోతరగతి పరీక్షలకు విధించిన నిబంధనల గురించి వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఈనెల 18నుంచి ఏప్రిల్ 2వతేదివరకు పరీక్షలు జరగనుండగా జిల్లాలో 10,526 మంది విద్యార్థులకోసం 59కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు జిల్లాలోని ప్రభుత్వ, గురుకుల, ప్రైవేట్ 303 పాఠశాలల్లోని 10,526 మంది విద్యార్థులు హాజరవుతారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫిజిక్స్, బయోలజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 11గంటలవరకే ఉంటాయి. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30గంటలకు ప్రారంభంకానుండగా 8.30గంటల నుంచి 9.35గంటలవరకు మాత్రమే అనుమతిస్తామన్నారు. ఆతర్వాత నిమిషం ఆలస్యమైన అనుమతించేదిలేదన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం 5గంటలవరకు తరగతులు జరుగుతాయి. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని కేంద్రాల్లో సీసికెమెరాలు, ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్ల సౌకర్యం ఉందన్నారు. విద్యుత్ సౌకర్యం కూడా కల్పించి ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**హాల్‌టికెట్లు ఇవ్వకుంటే చర్యలు :** పదోతరగతి విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు , ఇతర కారణాలతో యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను www.bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఇక ఎవరైన మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు. పరీక్షాకేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతిలేదన్నారు. ఎవరైన అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు.

## పట్ట పగలే వెలుగుతున్న వీధి దీపాలు



**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల కేంద్రమైన వీపనగండ్లలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న పట్టించుకునేవారు కరువయ్యారు. పట్టపగలే వీధి దీపాలు వెలుగుతుండటంతో గ్రామ పంచాయతీ సిబ్బంది విద్యుత్ పై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. గ్రామంలోని అమ్మాయి పల్లి రోడ్డు వెంట ఉన్న విద్యుత్ దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్ లేకపోవడంతో 24 గంటలు విద్యుత్ దీపాలు వెలుగుతూనే ఉంటు నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని విద్యుత్ దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** తెలంగాణరాష్ట్రంలో ఉపాధ్యాయుల కుటుంబ సంక్షేమానికై టిఎస్ యుటిఎఫ్ ఎల్లవేళలా కృషిచేస్తుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీధర్‌శర్మ అన్నారు. పెద్దకొత్తపల్లి టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కుటుంబ సంక్షేమనిధి పథకంలో చేరిన ఉపాధ్యాయులకు బాండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.శ్రీధర్‌శర్మ, కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వీనర్ చిన్నయ్య మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమనిధి పథకాన్ని ప్రారంభించామని, టిఎస్ యుటిఎఫ్ సభ్యులు ఎవరైన అకాలమరణం చెందితే వారి కుటుంబానికి ఆర్థికభరోసా కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు 17మంది సభ్యులు మరణిస్తే విరాళాలను స్వీకరించి ఒక్కొక్క సభ్యుని కుటుంబాలకు రూ.6లక్షలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహేష్‌బాబు, కమిటిసభ్యులు నాగభూషణం, టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్‌లో విప్లవాత్మక మార్పులు తెస్తాం

### జోడో యాత్రలో 15 గ్యారంటీలు ఇచ్చాం
### కృతనిశ్చయంతో అవన్నీ అమలు చేస్తాం
### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన

**బెంగళూరు :** దేశంలో షెడ్యూల్డు కులాలు, తెగలు, ఒబిసిల రిజర్వేషన్ల పరిమితిని యాభై శాతానికి పెంచుతామని, అదేవిధంగా సామాజిక న్యాయం సాధించేందుకు కుల గణన చేపడతామని, కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన గ్యారంటీలను లోక్‌సభ ఎన్నికల తర్వాత అమలు చేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. సమగ్ర సామాజిక, ఆర్థిక, తమిళనాడు వంటి రాష్ట్రాలు అమలు చేసినవిధంగా ఈ రిజర్వేషన్ల పరిమితి 60 లేదా 65 శాతానికి కూడా పెరగవచ్చునని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పనులన్నీ కృతనిశ్చయంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు. ''రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్‌పార్టీ ఇప్పటివరకూ 15 గ్యారంటీలు ప్రకటించిందన్నారు. కిసాన్ న్యాయ్, యువ న్యాయ్, మహిళా న్యాయ్ అనేమూడు అంశాల కింద ఈ 15 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు ఈ మూడు విభాగాలలోనూ ఐదేసి హామీలు ఉన్నాయని, భారతదేశంలో ప్రజలందరికీ కాంగ్రెస్ పరిపాలన ద్వారా న్యాయం చేయాలన్నదే భారత్ జోడో యాత్రలో ప్రధానంగా ప్రజలకు తెలియజెప్పదలచుకున్న సందేశమని ఖర్గే స్పష్టం చేశారు. కులగణనకు తమ పార్టీ లోక్‌సభ ఎన్నికల తర్వాత అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. రిజర్వేషనల పరిమితి పెంచేందుకు రాజ్యాంగ సవరణ చేపడతామని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తీసుకునే ఈ కృతనిశ్చయ చర్యలన్నీ రాబోయేకాలంలో దేశ భవిష్యత్ ముఖచిత్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అన్నారు. దేశంలో కార్మికులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను పునఃసమీక్ష చేస్తామని, కార్మికవర్గానికి మేలు చేసేవిధంగా ఈ లేబర్ కోడ్‌లలో తగినన్ని సవరణలు చేపడతామని భరోసా ఇచ్చారు. ''సమగ్ర సామాజిక, ఆర్థిక కుల గణన చేపడతామని కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు హామీ ఇస్తోంది. దీని ద్వారా దేశంలోని అన్ని కులాలు, అణగారి వర్గాలకు సంబంధించిన ఆర్థిక సామాజిక పరిస్థితులు తేటతెల్లమవుతాయి, జాతీయ సంపదలో వారి వాటా ఎంతో తెలుస్తుంది, ప్రభుత్వ పాలనరరా సంస్థలలో వారికి ఉన్న ప్రాధాన్యం ఎంతో తెలిసిపోతుంది, ఈ అంశాలన్నీ సర్వే ద్వారా తెలుసుకుంటాం, ఆ మేరకు నిర్ణయాలు తీసుకుంటాం'' అని మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ శనివారం ప్రకటించిన ''శ్రామిక్ న్యాయ్'', ''హిస్సేదరి న్యాయ్'' లలో భాగంగా ప్రకటించిన మరో ఐదు గ్యారటీలివి. షెడ్యూల్డు కులాకు, షెడ్యూల్డు తెగలకు ఒక ప్రత్యే ప్రణాళికను చట్టం ద్వారా అమలు చేస్తామని, ఇప్పటికే ఈ విధమైన చర్యలు కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు అవుతున్నాయన్నారు. జల్–జంగల్–జమీన్ (అడవి, నీరు, భూమి) హక్కుల గురించి ఖర్గే మాట్లాడుతూ, గిరిజనులకు ఉన్న అటవీ హక్కులను తమ పార్టీ అధికారంలోకి వచ్చాక సంరక్షిస్తుందని చెప్పారు. ఇప్పటివరకూ అపరిష్కృతంగా ఉన్న అటవీ హక్కుల చట్టంను ఏడాది కాలంలో అమలు చేస్తామని, ప్రాథమికంగా మొదటి ఆరునెలల్లో తిరస్కరించిన హక్కులను పునఃసమీక్ష చేస్తామని చెప్పారు. అదేవిధంగా దేశంలో పంట ధరలకోసం పోరాటం చేస్తున్న రైతుల హక్కులను కాపాడుతుందని, రైతులు చేసే అటవీ ఉత్పత్తులకు అప్నీ ధర్తీ, అప్నా రాజ్ (మన భూమి, మన పరిపాలన) కింద కనీస మద్దతుధర పెంచుతామన్నారు.గిరిజన సోదరీ సోదరుల సాంస్కృతిక హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం సంరక్షిస్తుందనీ, వారి స్వయంపరిపాలనకు అవకాశం కలగిస్తామని ఖర్గే భరోసా ఇచ్చారు. గిరిజనులు అత్యధికంగా ఉండే రాతాలను గుర్తించి షెడ్యూల్డు ఏరియాలుగా ప్రకటిస్తామన్నారు.

# నిజాయితీగా సేవ చేయాలన్నదే లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. 100 రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తి అయిన సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రతి క్షణం కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలు ఏవి ఉన్నా వాటిని నా దృష్టికి తీసుకుని వేస్తే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల లోపు వచ్చే వారికి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జీరో బిల్లు వస్తుందని, ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, గృహ జ్యోతి పథకానికి మహబూబ్‌నగర్ లో 10 వేల మంది, హన్వాడలో 7 వేల మంది, మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలో 14662 మందికి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు విశ్వవిద్యాలయానికి రూసా నిధులు కింద 100 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని అని, గతంలో మన మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ లా విద్య అభ్యసించేందుకు తరలిపోతున్నారని, కానీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని, విద్యాశాఖ కార్యదర్శి ని మహబూబ్‌నగర్‌లో లా కళాశాల ఇంజనీరింగ్ కళాశాల అవశ్యకత గురించి వివరించి, మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఇంజనీరింగ్ లా కళాశాలను పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయుటకు ఒప్పించడం జరిగిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాను కేవలం ఒక విద్యాలోనే కాకుండా, స్కిల్ డెవలప్‌మెంట్ లో కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. వృత్తి మరియు సాంకేతిక విద్య అభివృద్ధికి రెండు ఐటిఐ కళాశాలలకు 7.7 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన చెప్పారు. అమృత్ పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాలో 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ని పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిధులు 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు 30 శాతంతో పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం దగ్గర 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. కుల సంఘాల భవనాలు నిర్మాణాలను స్వాగతిస్తానని, నిబంధనలకు విరుద్దంగా ఎవరు నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రతి రూపాయి ఉపయోగపడితే రూపాయి విలువ పెరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సిజె బెనహర్, సాదుతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డిని కలిసిన పూరి సురేష్ శెట్టి



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డిని శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినేట్ ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రమంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని , దశళ వారి ఉద్యమాలు నిర్వహించామని, దీని ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని , కార్పొరేషన్ ఏర్పాటుకు పోరాటాల నిర్వహించిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఎంపిక విషయంలో సేవా దృక్పథం కలిగిన వ్యక్తికి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించాలని దీని ద్వారా ఎంతో మంది నిరుపేద ఆర్యవైశ్యులకు మేలు జరుగుతుందని పూరి సురేష్ శెట్టి కోరారు. సానుకూలంగా స్పందించిన చిన్నారెడ్డి సురేష్ శెట్టిఅభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అమలు దిశగా కృషి చేస్తానని హామీఇనచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి : సిఐ శివశంకర్



**ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ శివశంకర్ పేర్కొన్నారు. నారాయణపేట మండలంలోని సమస్యాత్మక గ్రామలైన పెరపల్ల, సింగారం గ్రామాలలో సాయంత్రం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సిఐ శివశంకర్ , ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఐటిబిపి కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినిగించుకోవాలని, యువత వాట్సాప్‌లలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. రాజకీయ నాయకులను రెచ్చగొట్టేలా పోస్టులు చేయరాదని, ఇతరులను కించపర్చి పోస్టులను గ్రూపులలో పెట్టినట్లయితే పోస్ట్ చేసిన వ్యక్తితో పాటు అడ్మిన్ కూడా కేసుల పాలవుతారన్నారు. వాట్సాప్ గ్రూప్‌లలో ఉండే వ్యక్తులు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ యువత రాజకీయ నాయకుల కొరకు మీ జీవితాలను నాశ ం చేసుకోవద్దని, వాట్సాప్ గ్రూపులలో ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. యువకులు ఉన్నత చదువులతో తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని, రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే , వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట ఆర్యవైశ్య సంఘం కన్వీనర్లు గుంత మల్లేష్, భీమా చంద్రకాంత్ , కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో కోర్ కమిటీ సభ్యులు భీమ్ భాస్కర్ , ఎరుమలి నర్సింహ, విశ్వనాథం, గంగాధర్, బాదం విజయ్ , వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, విశ్వనాథం, రమణ, అర్థం శ్రీనివాసులు, గుంత రమణ, బచ్చు రమణ, భీమా కిషోర్ , సతీష్ , నరేష్ , కిరణ్ పాల్గొన్నారు.

## కవిత అక్రమ అరెస్టు పిరికిపంద చర్య

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రాష్ట్ర ప్రభుత్వాల పిరికిపంద చర్య అని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ విమర్శించారు. ఈడి అక్రమ అరెస్టును నిరసిస్తూ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శనివారం రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వనపర్తి రాజీవ్ చౌరస్తా పట్టణ పార్టీ అధ్యక్షులు పి. రమేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ తగలబెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ పుట్టపాక మహేష్ , నాగన్నయాదవ్ , బండారు కృష్ణ, కంచె, రవి, నాయకులు తిరుమల్ , శరవంద్ , స్టార్ రహీం, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, అరుణ్ యాదవ్ , దేవర్ల నర్సింహ, సయ్యద్ , జమీల్ , ఎం. బాలు నాయుడు, జోహెబ్ , చిట్యాల రాము, మహేశ్వరరెడ్డి, కో ఆప్షన్ ఇమ్రాన , కవిత, సాయిలీల, ప్రవీణ్ , లోకాజీ, సిరివాటి, సురేష్ , శంకర్ , రామస్వామి, తోట , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**అరెస్టు చేయడం సరైనది పద్ధతి కాదు : మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి**



ఒకవైపు కోర్టులో కేసు నడుస్తుండగా మరో వైపు బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం సరైంది కాదని నారాయణపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఖండించారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్టు చేయడం చాలా అన్యాయమని వారు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను దెబ్బ తీసేందుకే కావాలని బీజేపీ తన అధికారాన్ని ఉపయోగించుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో కె. సుదర్శన్ రెడ్డి, చంద్రకాంత్ , జగదీష్ , విజయసాగర్ , చెన్నారెడ్డి, సుభాష్‌లు ఉన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

**ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి :** రాజీమార్గమే రాజ మార్గమని, రాజీమార్గంలో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఏ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ ఆదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ అకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ , ఇతర న్యాయవాదులు కలిసి లోక్ అదాలత్‌కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. కాగా శనివారం నాటి లోక్ అదాలత్‌లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 51820 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా రాజీ అయిన వ్యక్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొక్కను అందజేసి అభినందించారు. మొత్తం కేసుల పరిష్కారానికి రూ. 86 లక్షల 14వేల137 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్‌లో ఇద్దరు గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీ పతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ముంబయి జర్నలిస్టు మరణంపై విచారణకు ఎడిటర్స్ గిల్డ్ డిమాండ్



**న్యూఢిల్లీ :** ముంబయిలో పనిచేసే జర్నలిస్టు సతీశ్ నంద్‌గోంకర్ మరణంపై న్యాయబద్ధంగా విచారణ జరిపించాలని ఎడిటర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. అతడి అనుమానాస్పద మరణంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ అతడి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసింది. నంద్‌గోంకర్ మరణంపై న్యాయబద్ధంగా, బాహాటత్వ పద్ధతులలో విచారణ జరపాలని ముంబయి కేంద్రంగా వెలువడు తున్న సంబంధిత దిన పత్రిక యాజమాన్యాన్ని ఎడిటర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. నందగోంకర్ మరణానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఇటీవల వెలువడిన అనేక ప్రకటనలను ఎడిటర్స్ గిల్డ్ పరిగణనలోకి తీసుకుంది. అన్ని దినపత్రికా కార్యాలయాల్లోనూ జర్నలిస్టులు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా, బాహాటత్వ పద్ధతు లో, మీడియా హక్కులకు అనుగుణంగా పనచేసే వాతావరణం ఎల్లప్పుడూ ఉండాలని పేర్కొంటూ, తోటి ఉద్యోగులమధ్య ఉండే సంబంధాలు చాలా స్వచ్ఛంగా, న్యాయబద్ధంగా, పరస్పర గౌరవభావంతో కూడుకునేవిగా ఉండాలని స్పష్టం చేసింది. వర్కింగ్ జర్నలిస్టులకు పని ప్రదేశంలో ఉండే నైతిక విధానాలకు, విలువలకు అనుగుణంగానే వారి పనిపద్ధతులు ఉండాలని, ఈ రంగంలో వస్తున్న ప్రతి మార్పునూ ఎడిటర్లు ఎంతో జాగ్రత్తగా సమీక్ష చేయాలని ఎడిటర్స్ గిల్డ్ సలహా ఇచ్చింది. దేశంలో ఉన్న అన్ని వార్తాసంస్థలూ జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించాలని హితవు పలికింది. ఫిబ్రవరి 28న నందగోంకర్ ముంబయిలో మరణించారు.

## జమ్ముకశ్మీరు ప్రజల ప్రజాస్వామ్య వ్యక్తీకరణకు కేంద్రం తిరస్కృతి

### ఒమర్ అబ్దుల్లా విమర్శ

**శ్రీనగర్ :** ప్రజాస్వామ్యబద్ధమైన అత్యంత కీలకమైన భావాలను, అభిప్రాయాలను వ్యక్తీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని జమ్మూ కశ్మీరులోని రాజకీయపార్టీలు మండిపడ్డాయి. జమ్మూ కశ్మీరులో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహిస్తారని ప్రజలు భావించారనీ, కానీ అందుకు అవకాశం లేకుండా ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) సహా పలు పార్టీలు విమర్శించాయి. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూ కశ్మీరు మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారంనాడు ఈ మేరకు ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ద్వారా తీర్పుచెప్పే అవకాశాన్ని జమ్మూ కశ్మీరు ప్రజలకు లేకుండా తిరస్కరించారని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్రాన్ని గాఢనిద్రలో ఉంచేశారని, ప్రజాస్వామ్యానికి రాష్ట్రంలో అవకాశం లేకుండా చేశారని ఎక్స్ వేదికగా అబ్దుల్లా ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికలకు శనివారంనాడు నోటిఫికేషన్ విడుదల చేసిన భారత ఎన్నికల సంఘం, జమ్మూ కశ్మీరులో అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత చేపడతామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం పదే పదే జమిలి ఎన్నికల గురించి ఊదరగొడుతున్నదని, కానీ అసెంబ్లీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. జమ్మూ కశ్మీరు ప్రజలు తమనుతాము పరిపాలించుకునే అవకాశం ఇవ్వాలనే ఇంగిత జ్ఞానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కోల్పోయిందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సంఘం నుండి సానుకూల సంకేతాలు వస్తాయని తామేమీ ఆశగా ఎదురుచూడలేదని, అందుకు తగ్గట్టే జరిగిందని విమర్శించారు.

## కవిత అరెస్టుకు నిరసనగా ధర్నా, రాస్తారోకో



**ప్రజాపక్షం/జడ్చర్ల :** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టిన ధర్నా రాస్తారోకో కార్యక్రమాలలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శనివారం నాడు జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా ఎమ్మెల్సీ కవితను అక్రమ కేసులో అరెస్టు చేశారని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్‌లో ఎలాంటి ప్రమేయం లేకున్నా కవితను ఈడీ అధికారులు విచారణకు పేరుతో కస్టడికి తీసుకోవడం సరైంది కాదని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ , ఈడీ దిష్టిబిమ్మలను బిఆర్ఎస్ నేతలు దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుపడ్డారు. సుమారు గంట పాటు కొనసాగిన ఈ ఆందోళన కార్యక్రమాలలో బిఆర్ఎస్ నేతలను ధర్నా రాస్తారోకో విరమించడం పోలీసులు కోరగా వారు ససేమిరా కాదన్నారు. దాంతో పోలీసులు , సిబ్బంది తీసుకువచ్చి రోడ్డు పక్కకు లాగి వేస్తూ ఉండడంతో బిఆర్ఎస్ నేతలు ఒకరినొకరు పట్టుకుని పోలీసులు జులుమ్ నశించాలంటూ డిమాండు చేశారు. దాంతో పోలీసులు ఒకరినొకరు విడదీసి తమను పోలీస్టేషన్‌కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ నేతలు పోలీస్టేషన్ ఆవరణలో ధర్నా నిర్వహించగా పోలీసులు వారికి నచ్చజెప్పి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. సుమారు గంటన్నరకు పైగా సాగిన ఈ అందోళన కార్యక్రమంలో ఎక్కడి వాహనం అక్కడే నిలిచి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బాలాజి రామ్ మోహన్, శ్రీకాంత్, ఇంతియాజ్, రఘుపతిరెడ్డి, గిరి, విజయ్, ప్రశాంత్, చైతన్య, లత, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల నిరసన

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ నాయకులు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమం లో హన్వాడ ఎంపీపీ బాలరాజు,మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,మాజీ వైస్ గణేష్,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్,కౌన్సిలర్‌లు రవికిషన్ రెడ్డి,అనంతరెడ్డి,సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నవకాంత్,అనంత రెడ్డి,ఇబ్రహీం,జహంగీర్,పాల సతీష్,రవికుమార్,ప్రతాప్ నాయక్,ఆకుల శివ,చిట్యాల సుధాకర్,భారత జాగృతి సంస్థ జిల్లా కన్వీనర్ డా.వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుప్రీం కోర్టులో ఈడీ చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరించిందని చెప్పారు.ఎన్నికల ముందు కావాలనే కవితను అరెస్ట్ చేయించారని పేర్కొన్నారు.కేవలం ఎన్నికలలో లబ్ది పొందడానికి బీజెపి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోదీ రేవంత్ కుట్రలకు భయపడేది లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలను అణచివేసేందుకు కేద్రంలోని బీజెపి సర్కారు ఈడిని వినియోగిస్తుందని ఆరోపించారు.వివక్ష నేతలు వారి సన్నిహితుల ఇండ్లల్లో సోదాలు జరుపడం వేధింపులకు గురిచేయడం ఇటీవల కనిపిస్తుందని అన్నారు.న్యాయ వ్యవస్థ పై తమకు నమ్మకం ఉందని ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని చెప్పారు.

## కేసులు ఎత్తివేయాలి



**ప్రజాపక్షం / కొత్తకోట :** ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని కొత్తకోటలో నల్ల బ్యాడ్జిలతో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రాజకీయ లబ్దికోసం ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ కొత్తకోట మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బ్యాడీలు ధరించి గంట పాటు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ , సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్‌లు పాల్గొనగా పట్టణ అధ్యక్షులు బాబురెడ్డి సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఆరు నెలల నుంచి జీతాల్లేవ్

### మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి డిమాండ్



**ప్రజాపక్షం/సిరిసిల్ల :** మిషన్ భగీరథ కార్మికులకు గత ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని వేతనాలు వెంటనే చెల్లించాలని ఎఐటియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆజ్జ వేణు, కదారి రాములు డిమాండ్ చేశారు. శనివారం సుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవనంలో సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాత్రి పూట విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సేఫ్టీ జర్కిన్స్, టార్చ్ లైట్లు, ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. గత ఆరు నెలల నుండి వేతనాలు లేక కుటుంబాన్ని సాకలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికులకు వేతనాలు కాంట్రాక్టర్లు కాకుండా ప్రభుత్వమే వేతనాలు చెల్లించినట్లయితే దోపిడీకి గురికాకుండా ఉంటారని అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే విధమైన వేతనాలను అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## జగద్గిరిగుట్ట హెచ్ఎంటి ఖాళీ స్థలంలో బస్‌డిపో ఏర్పాటు చేయండి : సిపిఐ



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట :** చాకలి ఐలమ్మ చౌరస్తా నుండి ఇందిరా గాంధీ విగ్రహం వరకు రోడ్లు వెడల్పు చేయాలని ,బస్ డిపోను హెచ్ఎంటి కాలనీ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో శనివారం సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాములు, హరినాథ్ రావు, శ్రీనివాస్, మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చౌరస్తా ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర నుండి జగద్గిరిగుట్ట ఏరియాలో పూర్తిగా ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు. ట్రాఫిక్ సమస్య తీరాలంటే ఇరువైపున రోడ్డు ఆక్రమణలను తొలగించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పాలుమార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. జగద్గిరిగుట్టలో ఇప్పుడు కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు ఆక్రమణదారులకు అండగా ఉంటూ ట్రాఫిక్ సమస్యను జటిలం చేస్తున్నారని ట్రాఫిక్ రాకపోకలకు పాదాచారులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇమామ్ భాయ్, ఆశప్ప, పాపిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ వస్త్ర తయారీ ఆర్డర్ల సాధనకు కృషి

### చేనేత జౌళి శాఖ సంచాలకులు అళుగు వర్షిణి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నేత కార్మికుల సమస్యల పరిష్కారం పై సంబంధిత కార్మిక ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన చేనేత జౌళి శాఖ సంచాలకులు సిరిసిల్లలోని చేనేత కార్మికులు, ఆసాములు ప్రైవేట్ వస్త్ర పరిశ్రమ సంబంధించిన ఆర్డర్ల సాధన దిశగా కృషి చేయాలని, మార్కెట్ లో పోటి పడేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ, ఇతర సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేనేత జౌళి శాఖ సంచాలకులు అళుగు వర్షిణి అన్నారు. జౌళి శాఖ సంచాలకులు అళుగు వర్షిణి నేత కార్మికుల సమస్యల పరిష్కారం పై రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్లోని మినీ సమావేశం మందిరంలో సంబంధిత కార్మిక సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి సమావేశం నిర్వహించారు. చేనేత జౌళి శాఖ సంచాలకులు అళుగు వర్షిణి మాట్లాడుతూ పరిశ్రమల మనుగడకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, అదే సమయంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం పై ఆధారపడటం మంచిది కాదని, ప్రైవేటు రంగంలో గల అవకాశాలను సైతం అన్వేషించాలని సంచాలకులు తెలిపారు. ప్రభుత్వం ఉన్న అవకాశాల మేరకు మాత్రమే బట్ట తయారీ కోసం ఆర్డర్లు ఇవ్వగలుగుతుందని, త్వరలో సిరిసిల్లతో పాటు నారాయణపేట, చౌటుప్పల్ వంటి ప్రాంతాలలో సైతం చేనేత క్లస్టర్లు వస్తాయని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే పని కల్పించే అవకాశం ఉండదని, ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను వినియోగించుకోవాలని సంచాలకులు సూచించారు. ఆసక్తి గల ఆసాములకు , నేతన్నలు బృందంగా ఏర్పాటు చేసి సూరత్ లో వస్త్ర పరిశ్రమ పనితీరు పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క నేతన్న కార్మికుడు తప్పనిసరిగా టి నేతన్న యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం సిరిసిల్ల చేనేత కార్మిక సంఘం నాయకులు వారి డిమాండ్లను తెలియజేస్తూ మొమోరండం అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి, నేత కార్మికులు, ఆసాములు , కార్మిక సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలు, త్యాగాలతోనే హక్కుల సాధన





### ద్రోహం చేస్తున్న నిబద్ధత లేని కార్మిక సంఘాలు
### కార్మికులను విస్మరిస్తే కాంగ్రెస్‌కే నష్టం
### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల ప్రారంభ సభలో కూనంనేని
### పతాకాన్ని ఆవిష్కరించిన పద్మాకర్
### అమర వీరుల స్థూపాన్ని ప్రారంభించిన తిమ్మినేని

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పోరాటాలు, త్యాగాలతోనే కార్మికులకు హక్కులు సాధించబడ్డాయని, అదే కోవలో హక్కులు, సంక్షేమ పథకాల కోసం పోరాడక తప్పదని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఆలోచన చేయాలని, మూడు నెలల్లో 22 కోట్ల మంది మహిళలను గమ్యాలకు చేర్చిన ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఫిట్‌మెంట్ పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు స్థానిక 'బివి రామారావు ప్రాంగణం' (టిఎన్‌జిఓస్ ఫంక్షన్ హాల్)లో శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. యూనియన్ అధ్యక్షులు ఎస్.బాబు అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలలో సాంబశివరావు ప్రసంగిస్తూ 1956లో ఆర్‌టిసిలో ఉద్భవించిన మొట్టమొదటి సంఘం ఎంప్లాయిస్ యూనియన్ ఆర్‌టిసి కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిందన్నారు. సంఘాన్ని చీల్చేందుకు అనేక మార్లు ప్రయత్నం జరిగినా ద్రోహులకు బుద్ది చెబుతూ కార్మికులు ఎఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్‌కు అండగా నిలిచారన్నారు. ఆర్‌టిసిలో గుర్తింపు సంఘంగా అనేక మార్లు ఎంప్లాయిస్ యూనియన్ గెలిచిందన్నారు. కానీ కొంత మంది నాయకులు పదవుల కోసం కార్మికుల త్యాగాలను పణంగా పెట్టి విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలుపుతున్నారని అంతిమంగా ఎర్ర జెండానే కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. నిబద్ధత లేని కార్మిక సంఘాలతో ఎప్పుడైనా కార్మికులకు ప్రమాదమేనని ఆయన హెచ్చరించారు. సింగరేణిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఐఎన్‌టియుసి, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టిబిజికెఎస్ సంఘంగా ఉంటున్నారని, ప్రతిసారి వారిని ఎఐటియుసినే ఢీకొంటున్నదన్నారు. ఆర్‌టిసిలో సైతం ఎంప్లాయిస్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేసి పబ్బం గడుపుకోవాలని కొందరు ప్రయత్నించారని వారు శాశ్వతంగా చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు కార్మిక వ్యతిరేక పార్టీలేనని, కాంగ్రెస్ కూడా తన వైఖరిని మార్చుకుంటే మంచిదన్నారు. కార్మికులను బిజెపి బానిసల్లా చూస్తున్నదన్నారు. ఆర్‌టిసి కార్మికులుగా ఇదే చివరి మహాసభ కావచ్చునని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండే అవకాశం ఉందని ఎక్కడ ఉన్నా వామపక్ష భావాజాలాన్ని నిలుపుకుని ముందుకు సాగాలన్నారు. మనకెందుకులే అన్న ధోరణిని వదిలేసి అందరం ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుద్దామని కూనంనేని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కూడా కార్మిక సంఘాలతో జరిగిన సమావేశాలకు ఎంప్లాయిస్ యూనియన్‌ను ఆహ్వానించక పోవడం శోచనీయమన్నారు. బిజెపి రాముడి పేరుతోనో లేదా విపక్షాలను భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా గెలుపొందాలని చూస్తుందని దీనిపై కార్మికులు ఆలోచన చేయాలన్నారు. బిఆర్ఎస్ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిందని అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని కూనంనేని తెలిపారు. కవిత అరెస్టు రాజకీయ ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. తెలంగాణలో లబ్ది పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాదని చెప్పేందుకు కవితను అరెస్టు చేశారే తప్ప లిక్కర్ కేసుపై చిత్తశుద్ధి లేదన్నారు. సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్.బోస్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.వెంకన్న, సిపిఐ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్‌కె సాబీర్‌పాషా, ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు పద్మాకర్, గౌరవాధ్యక్షులు వెంకట్ గౌడ్, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దామోదర్, నర్సయ్య, కె.భాస్కర్‌రావు, తిమ్మినేని రామారావు, పాటి అప్పారావు, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

**కార్మికుల సమస్యలపై సుదీర్ఘ చర్చ**

టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలలో రాష్ట్ర నలుమూలల నుండి వివిధ డిపోలకు ప్రాతినిథ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. మహాసభల ప్రారంభ సూచికగా ఎంప్లాయిస్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పద్మాకర్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించగా, అమరుల స్థూపాన్ని సీనియర్ నాయకులు తిమ్మినేని రామారావు ఆవిష్కరించారు. 'ఎంప్లాయిస్ యూనియన్ వర్థిల్లాలి, ఎఐటియుసి జిందాబాద్' అనే నినాదాలతో సభ ప్రాంగణం హోరెత్తింది. సుదీర్ఘ కాలం కార్మిక హక్కుల కోసం ఆర్‌టిసి మనుగడ కోసం సుదీర్ఘ కాలం పోరాటాలు నిర్వహించి అసువులు బాసిన అమర వీరులకు మహాసభ నివాళులర్పించింది. మహాసభ ప్రారంభం కాగానే గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మరణించిన యూనియన్ నాయకులకు సంతాప సూచికగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ స్వాగతోపన్యాసం చేశారు. మహాసభలో మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిఎస్ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సభలో సంబంధించి విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడంపై ప్రతినిధులు ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 30 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాల్సిందేనని, పెండింగ్‌లో ఉన్న తొమ్మిది డిఎలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని, అపాయింట్‌మెంట్ డేట్‌ను ప్రకటించాలని మహాసభ మరో తీర్మానాన్ని ఆమోదించింది. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను, సిబ్బందిని పెంచాలని, తక్షణం ఆర్‌టిసిలో అన్ని విభాగాలలో నియమాకాలు చేపట్టాలని మహాసభ డిమాండ్ చేసింది. మహిళా కార్మికులకు ప్రత్యేక సెలవులతో పాటు సౌకర్యాలు, విధి నిర్వహణలో సౌలభ్యం కల్పించాలని మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ మహాసభలలో ఎపిఎస్ఆర్‌టిసి నాయకులు దామోదర్, నర్సయ్య సౌహార్ద సందేశాలు ఇచ్చారు.



## అవినీతి బురదలో చిక్కుకున్న బిజెపి

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి :** ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంలో బిజెపి అవినీతి బురదలో చిక్కుకుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో శనివారం జరిగిన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫండ్ పేరుతో బిజెపి సాగించిన మనీలాండరింగ్ సహా సకల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని, వందకోట్ల రూపాయల టర్నోవర్ కూడా లేని కంపెనీ రూ. 200 కోట్లు ఫండ్ ఇచ్చినట్లు అసలు కంపెనీకి సొంత వెబ్‌సైట్ కూడా లేని వాళ్లు రూ.125 కట్లు ఫండ్ ఇచ్చినట్లు, చివరకు ఏటా రూ.330 కోట్లు నష్టాలు చూపుతున్న ఎయిర్‌టెల్ కంపెనీ బిజెపికి రూ.300కోట్లు ఎలక్టోరల్ బాండ్లు చెల్లించినట్లు బయటపడిందని ఆయన అన్నారు. దేశంలో బిజెపితో పాటు అనేక పార్టీలు టిడిపి,జనసేన,టిఎంసి పార్టీలు కూడా అవినీతి బురదలో కూరకుపోయాయయని దేశంలో అవినీతి కళంకం లేని పార్టీలు ఏదైనా ఉంది అంటే అది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని



ఆయన సగర్వంగా ప్రకటించారు. దేశంలో అన్ని పార్టీలు కార్పొరేట్ స్వామ్యానికి దాసోహం అన్న ఈ దశలో సైతం తమ విధానాలకు అనుకూలంగా నిలబడి చిత్తశుద్ధి చాటిన వామపక్షాల ఘనతను జనం గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం తమ లక్ష్యాలను సాధించుకోవడం కోసం ప్రజలలో భావద్వేగాలు రెచ్చగొడుతున్నదని సిఎఎ,ఎన్ఆర్‌సి లాంటివి ఈ కోవ కిందికి వస్తాయని ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి ఇది నా మతం అనేక పరిస్థితుల్లోకి ప్రజలు నెట్టివేయబడ్డారని ఇది అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గత కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశానికి ఉస్తేల నారాయణరెడ్డి అధ్యక్షత వహించగా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు యల్లావుల రాములు,మేకల శ్రీనివాసరావు, యల్లంల యాదగిరి, ధూళిపాళ ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ, బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని రూపొందించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 91వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని అఖిలభారత యువజన (ఎఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బోనగిరి మహేందర్ బ్రాహ్మణపెల్లి యుగంధర్‌లు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐవైఎఫ్ భగత్‌సింగ్ 93వ వర్ధంతికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగంధర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ భగత్‌సింగ్ జీవితం భారతదేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన బాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. భగత్‌సింగ్ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమకాలంలోనైనా.. నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. భగత్ సింగ్ ప్రేరణతో ఏఐవైఎఫ్ ఉద్యమాలు సాగిస్తూ యువజనుల గుండెల్లో చిలిచిందన్నారు. విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా , దేశ ఐక్యత, సమైక్యత కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నదన్నా రు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవా లు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వం టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి, నాయకులు సదాశివ, సందీప్, నిఖిల్, రాహుల్ తదితరులున్నారు.

# ఎన్నికల బాండ్లు దేశ చరిత్రలో అతిపెద్ద అవినీతి

### ప్రభుత్వాలను కూల్చేందుకే బలవంతపు వసూళ్లు
### అంతర్జాతీయ మోసం
### థానే జోడో యాత్రలో రాహుల్



**న్యూఢిల్లీ :** బిజెపి ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికల బాండ్ల మోసం దేశ చరిత్రలోనే అతిపెద్ద అవినీతి అని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ శనివారంనాడు ప్రారంభమైన పూర్వరంగంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విచ్ఛిన్నకర పరిపాలనపై కాంగ్రెస్‌పార్టీ తన దాడి ముమ్మరం చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాలో ప్రభుత్వాలను కూల్చివేసేందుకు, పార్టీలను చీల్చి బలహీన పరిచేందుకే బలవంతపు వసూళ్ళతో ఎన్నికల బాండ్ల అంతర్జాతీయస్థాయి మోసం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. ఇడి, సిబిఐ, ఐటి దాడులను వ్యతిరేకించి గట్టిగా గొం తెత్తి నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్షాలపైనే ప్రధానంగా కుట్ర జరిగిందని రాహుల్ అన్నారు. బలవంతపు వసూళ్ళకోసం జరిగిన ఈ ఎన్నికల బాండ్ల అవినీతి కార్యకలాపాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఒక స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని, అప్పుడే అసలు నిజాలన్ని బయటకు వస్తాయని మహారాష్ట్ర థానేలో, జంభాలీ నాకలో భారత్ జోడో న్యాయ్ యాత్ర ర్యాలీల్లో రాహుల్‌గాంధీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శివసేన, ఎన్‌సిపి పార్టీల నుండి నాయకులు బిజెపిలోకి ఉచితంగా ఏమీ ఉరుకులు పరుగులుపెట్టి పోయారని మీరంతా అనుకుంటున్నారా? అని ర్యాలీకి హాజరైన ప్రజలను రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు విషయం అది ఆదివాసీ అన్న కారణంగానే రామాలయ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదీముర్మును మోడీ అనుమతించలేదని అన్నారు. కాదనీ, వారంతా అవినీతి సొమ్ముకు లోబడ్డారని, అందుకే ఈ రెండు పార్టీలను చీల్చారని విమర్శించారు. దేశంలో కరోనా బారిన పడి 50 లక్షలమంది ప్రజలు మరణిస్తే సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంస్థ అధినేత మాత్రం బిజెపికి ముడుపులు సమర్పించుకునే పనిలో బిజీగా గడిపారని విమర్శించారు. తక్షణం సుప్రీంకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని ఒక స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జైరామ్ రమేశ్ ర్యాలీలో మాట్లాడుతూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్ టాక్స్ శాఖల ద్వారా ఈ అవినీతి జరిగిందని, వారు దాడులు చేసిన తర్వాతనే సంబంధిత కంపెనీలు బిజెపికి ఎన్నికల బాండ్లు కొని సమర్పించుకున్నాయని రాహుల్ విమర్శించారు. ఈ అవినీతి బలవంతంగా బెదిరించి ధనాన్ని దండుకునే అంతర్జాతీయస్థాయి మోసమని అన్నారు. ప్రతిపక్షాల సారథ్యంలో గల ప్రభుత్వాలను కూల్చివేసేందుకు ఈ ధనాన్ని ఉపయోగించారని విమర్శించారు.

**కాళేశ్వరంలో అవినీతి**

**ప్రజలసొమ్మును వృథా చేసిన మేఘా సంస్థ**

ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకంగా పేరుగాంచిన తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో కొంతభాగాన్ని నిర్మించిన మేఘా ఇంజనీరింగ్ సంస్థ ఎంఇఐఎల్ కు కూడా ఈ పాపంలో భాగం ఉందని జైరామ్ రమేశ్ విమర్శించారు. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం మేఘా ఇంజనీరింగ్ సంస్థ దేశంలో ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన రెండవ అతిపెద్ద కంపెనీగా ముద్ర వేసుకుందని, ఈ కంపెనీ నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు బీటలువారి కుంగిపోతోందని, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందనీ, ఈ కంపెనీ బాండ్ల రూపంలో విరాళాలు సమర్పించిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని మేఘా సంస్థ వృథా చేసిందని జైరామ్ రమేశ్ విమర్శించారు. ఎన్నికల బాండ్లకోసం ఎంత భాగం అటవీ భూములను నాశనం చేశారని ఆయన ప్రశ్నించారు. అడవుల్లో జీవించే ఆవాసీలు బిజెపి జేబులు నింపేందుకు ఆ భారాన్ని భరించారని విమర్శించారు. గడచిన ఐదేళ్ళలో దేశంలో నిర్మించిన అనేక భారీ ప్రాజెక్టులు తీవ్రంగా నష్టపోయిన ఉదాహరణలు మనకు ఉన్నాయని ఆయన చెప్పారు. ఉదాహరణకు గుజరాత్‌లోని మోర్బీ ప్రాజెక్టు కూడా అంతేనని అన్నారు. దేశంలోని ఫార్మా కంపెనీలు వేలకోట్ల రూపాయలను ఎన్నికల బాండ్లుగా చేసి బిజెపికి సమర్పించుకున్నాయని అన్నారు. హెటిరో డ్రగ్స్ సంస్థ వంటివి అమెరికా మార్కెట్ నుడి ఔషధాలను వెనక్కి తీసుకున్నాయని,. ఎందుకంటే అమెరికా నియంత్ర ణ సంస్థలు చేసిన పరిశీలనల్లో అవి కలుషితమని తేలినందువల్లనే వెనక్కి తీసుకున్నాయని గుర్తు చేశారు.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : K Sreenivas Reddy,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com